# HANNA KRUPA ®

**Christian Devotional Monthly Magazine**

**సంపుటి : 10** **సంచిక : 6**


**ప్రభువగు యెహోవాయే నాకు బలము**

THE NATIONAL CHURCH OF INDIA 1958


Editor :

**Rev. Nathaniel R. Kodavatikanti,** B.Th.,M.A.,M.Phil

Cell : 9908822365

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Pastor, Hannahkrupa Memorial Church

Bangalore

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

Pay & Accounts Officer, Warangal

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Sri Rajareddy Hospital

Pulivendula

**Bishop.Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta


## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| దివ్య బ్రాహ్మణుడు.... | గుండాబత్తిని | 4 |
| ప్రజాపతి బలియాగం | రెవ.జె.లాజరస్, జమ్మలమడుగు | 6 |
| లోకం తీరు | కె.ఇమ్మానియేల్‌రాజేంద్ర | 8 |
| దేవుని వాక్యము - పోలికలు | శ్రీమతి ఆలూరి నిర్మలా మాధ్యూస్ | 9 |
| యేసుప్రభువు అల్లాతో సమానుడు | గుండాబత్తిని | 10 |
| ఫాదర్ హయ్యర్ | ప్రొ ॥ టి.యస్.వి. ప్రసాదరావు, గుంటూరు | 12 |
| డిసెంబర్ నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్, ఏలూరు | 15 |
| విశ్వాసంలో మరో మెట్టు | కొడవటికంటి | 16 |
| బలపరచిన ప్రభువు | రత్నకుమారి హానోకు, ఇబ్రహీంపట్నం | 18 |
| టాక్సి ఆపద నుండి కాపాడిన దేవుడు | సిస్టర్ .సువార్త కేరి, కావలి | 21 |
| కీ॥శే॥ వై . యస్. చిన్న కొండారెడ్డి, | | 22 |
| సాక్ష్యము | శారా అబ్రాహాము కాకినాడ | 24 |
| శతాధిక తెలుగు బాపిస్టు సంఘము | రెవ.రావూరి కృపారావు, బాపట్ల | 26 |
| యేసు కథ | కొడవటికంటి | 28 |
| The Personal Word | రూడి లాక్ | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 30 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**

**ఆన్‌లైన్ అకౌంట్ నెం. : 10957294362**

**బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506**

# జీవనమంతయు...



దేవుడు మానవులకి ఆజ్ఞలను ఇచ్చాడా? అవి ఆజ్ఞలు అనేకంటే, మానవుని సుఖవంతమైన జీవితానికి సూచనలు అనవచ్చును. మానవుని సృజించినప్పుడు దేవుడు ఆజ్ఞ ఇవ్వలేదు. వారికి సూచన చేసాడు. ఆ పండు తింటే మీరు చస్తారు. ఇప్పుడు కూడా ఆయన సూచనలే మనకిస్తున్నాడు. మార్తా! నువ్వు నమ్మినయెడల దేవుని మహిమను చూతువని........ అన్నాడు యేసు. దేవుని మహిమను చూడాలంటే దేవుని నమ్మాలి.

అలాగే మనం చనిపోయిన తర్వాత సుఖంగా ఉండటానికి కాదు. ఈ లోకంలో మనం దేవుని యెడల ఆయన ఆజ్ఞలు చెప్పబడే వాటి విషయంలోను భయంగా బ్రతకటం. కష్టపడి కష్టాలలో బ్రతకటం, చనిపోయిన తర్వాత సుఖంగా ఉండటానికి కాదు.

ఈ లోకంలో – ఈ రోజు, ఇప్పుడే సర్వసమృద్ధిలో ఆత్మ వర్ధిలుచున్న ప్రకారం అన్ని విషయాలలోను అంటే ఆర్థికముగా కూడా వర్ధిల్లాలి. ఇందుకు బైబిలులో సూచనలు ఉన్నాయి. మానవునికి దేవుడిచ్చిన సూచనలన్నింటిలోను మనం మన ధనం వాడవలసిన పరిస్థితి చెప్పడింది.

మనకోసం మనం ఖర్చుచేసే డబ్బు విషయంలో దేవుడు హెచ్చరించటం లేదు కాని, ఇతరులకోసం మనం ఎంత ఖర్చు చేస్తున్నామో! దానిని బట్టి మన జీవితానికి ఆశీర్వాదాలు అనుగ్రహిస్తాడు. ఈ రోజు ఎవరికి, అంటే దేవునికి పనికి గాని, బీదల కొరకు గాని పైసా ఇవ్వని వారు, దేవుని పేరు మీద వచ్చే డబ్బుతో జల్సా చేసేవారు కూడ సమృద్ధిలో ఉండటానికి కారణం? దేవుడు న్యాయతీర్పు తీర్చలేడా? కాదు వారి యొక్క తల్లిదండ్రులు పరలోకములో ధనము కూర్చుకొనినందున వారి తదనంతరము వారి పిల్లలు దాని బాపతు వడ్డీ తీసుకుంటున్నారు. తర్వాత అసలు ఖర్చు అవుతుంది. అప్పుడు వెల్లకిలా పడుతారు.

దేవుని సేవ రకరకాలుగా ఈ లోకంలో జరుగుతుంది. రకరకాలుగా సేవ చేసేవారు రకరకాల మనుష్యులు. వాళ్ళు బ్రతకాల, ఆ సేవలోనికి రాకముందు నీ "స్టేటస్" ఏమిటి? అని అడగవద్దు. సేవకుడు అని పేరు స్థిరపడిన తర్వాత అన్నిటిలో అందరిలో ఎక్కువగా ఉండాలి. మరి ముఖ్యముగా అందరికంటే గొప్ప సేవకుడు కాబట్టి మీ చందాలు, కానుకలు మాకివ్వండి.

ఆ మధ్య ఒరిస్సా నుండి ఓ మాసపత్రిక నాకు వచ్చేది. అప్పుడప్పుడు ఉత్తరాలు వ్రాస్తుండేవాడు. ఓ రోజు ఓ సర్కులర్ లెటర్ పంపించాడు. దేవుడు నా ప్రార్థన అందరిని ధనవంతులను చెయ్యాలని ఈ మనీ సర్కులేషన్ బయలుపరచాడు – అని వ్రాశాడు.

దేవుడిని బీదవాడ్ని చేసే దేవుని కార్యకర్తల చివరి స్థితి ఏమిటి? మీ కానుకలను పంపండి అని అడిగేవాడు, ఇంటింటికి తిరిగి ప్రార్థన చేసినా, ఉదయం సాయంకాలం ఇంటి ముందు నిలచి పెద్దగా అరచినా ఒకటే.

నేను అమెరికాలో ఉన్నప్పుడు పది రోజులు నాతో పర్యటించిన అమెరికా స్నేహితుడు నువ్వెందుకు నీ అవసరాలు, కొరతలు తెలియజేయవు అన్నాడు. ఎందుకు తెలియజేయాలి? అన్నాను. మరి వాళ్ళు నీ సేవావసరాలకు ఎలా సహకరిస్తారు? అన్నాడు.

నేను ఎవరి సేవ చేస్తున్నానో ఆయనే నా అవసరాలు తీర్చాలి కానీ, నా బోధ వినే వాళ్ళు కాదు. ఆయన ఎవరికి చెపుతాడో వారే వచ్చి నాకివ్వాలి అన్నాను.

"అడిగితే తప్పేంటి?" అన్నాడు.

భర్త ఇంటిలో ఉండగా ప్రక్కింటి వాడిని డబ్బులు అడుగుతారా? దేవునిలో నడిచేవారు, దేవుని సేవ చేసేవారు వాళ్ళ దేవున్ని కూడా అడగనవసరం లేదు. నేను దేవుడ్ని కూడా నా అవసరాల విషయమే అడగను అన్నాను

"ఎందుకు?" అన్నాడు.

ఆయనకి నా అవసరాలు తెలుసు. అదీ కాక నా బాధ్యత ఆయనది. ఆయన అడుగుడి మీ కియ్యబడును అన్నాడు కదా! అని అన్నాడు. ఆయన అడగమన్నది – ఆత్మను, ఆయనను వెదకమన్నాడు. ఆయన నా నీతికై తట్టమన్నాడు. ఈ లోక సంబంధమైన వాటి విషయం ఇవన్నియు మీకు కావలయునని మీ పరలోకపు తండ్రికి తెలియును అని ప్రభువు చెప్పాడు అన్నాడు.

ఆ స్నేహితునికి ఇవేమి నచ్చలేదు. నన్ను వదలి వెళ్ళిపోయాడు. నా ద్వారా ఆయనకు ఆదాయం లేదు కదా!

దేవుడు మనకిచ్చేవన్ని, డబ్బులు కూడ మనకు ఆశీర్వాదాలు తీసుకొనివస్తాయి. మన తెలివితేటలతో అడుక్కొనేవన్నీ మనకు మనఃక్లేశానికే.

# దివ్య బ్రాహ్మణుడు - ప్రభువైన యేసుక్రీస్తు! 2

గుండాబత్తిని

నేను మొదటివాడను, కటపడివాడను, జీవించు వాడను, మృతుడనైతినిగాని, ఇదిగో! యుగయుగములు సజీవుడనై ఉన్నాను. మరియు మరణము యొక్కయు, పాతాళలోకము యొక్కయు తాళపు చెవులు నా స్వాధీనంలో ఉన్నవి. **ప్రకటన 1:18**

**బాప్తీస్మమిచ్చు యోహాను ఏమన్నారు?**

నా వెనుక ఒకమనుష్యుడు వచ్చుచున్నాడు. ఆయన నా కంటే ప్రముఖుడు గనుక, నా కంటే ముందటి వాడు ఆయనేనని, నేనెవరిని గూర్చి చెప్పితినో ఆయనే ఈయన! **యోహాను 1:30.**

భౌతికంగా స్థానికుడైన యోహాను, యేసుప్రభువు కంటే ఆరు నెలలు పెద్దవాడు. "ఆయన నా కంటే ముందటి వాడని" యోహాను చెప్పుటలో గల పరమార్థం ఏమనగా:-

యేసు ప్రభువు ఆది సంభూతుడనియు, యేసు అందరికంటే మొదటివాడనియు గ్రహించుకోవాలి.

**ఆదిసంభూతుని గురించి భక్త పౌలు ఏమన్నారో చూడండి:**

ఆయన (యేసు) అదృశ్య దేవుని స్వరూపియై
సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు.

**కొలస్సి 1:15**

మరియు ఆయన భూలోకమునకు ఆదిసంభూతుని మరల రప్పించినపుడు, దేవుని దూతలందరు ఆయనకు నమస్కా రము చేయవలెనని చెప్పుచున్నాడు.

**హెబ్రి 1:6**

**భక్తుడైన పేతురు ఏమంటున్నారో చూద్దాము :**

అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును, నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరని మీరు ఎరుగుదురు గదా!

ఆయన జగత్తు పునాది వేయబడక మునుపే నియమింపబడెను గాని, తన్ను మృతులలోనుండి లేపి, తనకు మహిమ నిచ్చిన దేవుని యెడల, తన ద్వారా విశ్వాసులైన మీ నిమిత్తము కడవరి కాలముల యందు ఆయన ప్రత్యక్షపరచబడెను. కాగా మీ విశ్వాసమును, నిరీక్షణయు, దేవునియందు ఉంచబడి యున్నవి. **1పేతురు 1:19-21**

ఆదిసంభూతుడొకరు ఉన్నారని వేదము కూడా అంగీకరిస్తుంది. ఆయన ఎవరో చెప్పలేదు. వేద వచనం చూడండి :

కో దదర్శ ప్రథమం జాయమాన
మస్థన్వన్తం యదనస్థా బిభర్తి।
భూమ్యా అసురస్యగాత్మా క్వ స్విత్
కో విద్వాంసముప గాత్ ప్రష్టుమేతత్॥

**ఋగ్వేదము 1:164:4**

తొలుత జన్మించిన వానిని ఎవడు చూచినాడు? కోదదర్శ ప్రథం జాయ మానం. అస్థి రహితములు అస్థులను ఎప్పుడు కలిగినవి? ఎప్పుడు పృథ్వి నుండి ప్రాణము, రక్తము పుట్టినవి? ఆత్మలు ఎక్కడ నుండి ఉత్పన్నమైనవి? ఈ జిజ్ఞానకుగాను ఎవడు విద్వాంసుని వద్దకు వెళ్ళును?

డా॥ దాశరథి రంగాచార్య తర్జుమా

తొలుత జన్మించివాడు అనగా అప్పటికన్నా, అందరికన్నా ముందుగ పుట్టినవాడని అర్థము. అంటే ఆది సంభూతుడని భావము. ఇక్కడ మహర్షికి 'ఆది సంభూతుడు" అనే ఒక వ్యక్తిని గూర్చిన దర్శనమున్నది. ఈ ఆది సంభూతుడు దేవుడు కాదు. ఏలయనగా దేవుడు స్వంభవుడు. ఆయనకు ఆయనే మూలము. దేవుడు జన్మించడు. జన్మలెత్తడు.

సర్వోన్నతుడగు దేవుడు తన సృష్టి అంతటికి ముందు ఎవరో ఒకరిని కలుగజేశారు. ఆ కలుగచేయబడిన వ్యక్తిని చూచిన వారెవరని ఋషి ప్రశ్నిస్తున్నాడు. ఆది సంభూతునికి పూర్వము ఎవరూ లేరు గనుక ఆయన జన్మ సమయమును ఎవరూ చూడలేదని అర్థము.

బైబిలు గ్రంథము ప్రకారము ఈ ఆదిసంభూతుడు యేసు ప్రభువు. దేవుడు ఒకప్పుడు ఒంటరిగా ఉండేవారు.

మొట్టమొదట యేసు ప్రభువును కలుగుజేశారు.

**పరలోకంలో యేసు ప్రభువు అద్వితీయుడు.**

మింటను యెహోవాకు సాటియైన వాడెవడు?
దైవపుత్రులలో యెహోవా వంటి వాడెవడు?
పరిశుద్ధ దూతల సభలో ఆయన మిక్కిలి భీకరుడు
తన చుట్టునున్న వారందరికంటే భయంకరుడు

**కీర్తనలు 89:6,7**

ఈయనకు పరలోకములో సమానులెవరూ లేరు. కావున ఆయన అద్వితీయుడు. ఆయన హోదా ఎంతటిదో దేవుడు మోషేతో మాటలాడిన మాటలను బట్టి గ్రహించ వచ్చును.

ఇదిగో త్రోవలో నిన్ను కాపాడి నేను సిద్ధపరచిన చోటుకు నిన్ను రప్పించుటకు ఒక దూతను నీకు ముందుగా పంపుచున్నాను. ఆయన సన్నిధిని జాగ్రత్తగా నుండి ఆయన మాట వినవలెను. ఆయనకు కోపము రేపవద్దు. మీ అతిక్రమ ములను ఆయన పరిహరింపడు. నా నామము ఆయన కున్నది. అయితే నీవు ఆయన మాటను జాగ్రత్తగా విని నేను చెప్పినది యావత్తు చేసిన యెడల నేను నీ శత్రువు లకు శత్రువును, నీ విరోధులకు విరోధియునై యుందును. ఎట్లనగా నా దూత నీకు ముందుగా వెళ్ళుచు, అమోరీ యులు, హిత్తీయులు, పెరిజ్జీయులు, కనానీయులు, హివ్వీ యులు, యెబూసీయులను - వారున్న చోటుకు నిన్ను రప్పించును, నేను వారిని సంహరించెదను.

**నిర్గమ 23:20-23**

ఆయన యేసు ప్రభువు. దేవుని పేరు కలిగి, పాపములను క్షమించే అర్హత కలిగినవాడు, దేవుని స్థానమును అలంకరించుచున్నాడు. ఈయన యేసు ప్రభువు తప్ప మరెవరు కాదు. దేవదూతలకు ఇలాంటి హోదా లేదు.

దేవుడు యేసు ప్రభువును ఈ లోకానికి పంపే ముందు దేవదూతలందరూ ఆయనకు నమస్కారం చేయా లని ఆజ్ఞాపించారు.

మరియు ఆయన భూలోకమునకు ఆది సంభూ తుని మరల రప్పించినప్పుడు దేవుని దూతలందరు ఆయన కు నమస్కారం చేయవలెనని చెప్పుచున్నాడు.

**హెబ్రీ 1:6**

సత్య జ్ఞాన ఆనంద అనంత స్వరూపుడు:

సత్య - జ్ఞాన - ఆనంద - అనంత స్వరూపుడు అనేదాన్ని మరొక మాటలో చెప్పాలంటే, దేవుని స్వరూపము గలవాడని అర్థము.

దేవుడు అనాదికాలములో తన వాక్కు ద్వారా ఒక దివ్యాంశ సంభూతుని కలుగజేశారని చెప్పాను గదా! ఆయనే యేసు ప్రభువు. దేవుని వాక్కు ద్వారా ఒక దివ్య పురుషుడు కలిగారనుటకు వేద సాక్ష్యము చూడండి.

పరీత్య భూతాని పరీత్యలోకాన్
పరీత్య సర్వ్యాప్రదిశో దిశశ్చ।
ఉప స్థాయి ప్రథమజామృతస్యాత్మ
నాత్మానమభి సం వివేశ॥

ఆ పరమ పురుషుడు సర్వభూతములకు అతీతుడు. సర్వలోకములకు అతీతుడు. సర్వదిశ, విదిశలకు అతీతుడు. అతడు తొలుత కలిగిన సత్య వాక్కు నందు ప్రతిష్ఠితుడైనాడు.

**యజుర్వేదము 32:11**

దేవుని వాక్కు ద్వారా కలిగిన యేసు ప్రభువు పరలోకములో దేవుని కుడి ప్రక్కన కూర్చొని యుంటారు. అంతే కాకుండా, అచ్చము దేవునిలాగే ఉంటారు. పరలోక ములో దేవుని ప్రక్కన దేవుడు లాంటి మరొక వ్యక్తి ఉన్నట్లు వేదం చెబుతుంది చూడండి.

అచికిత్వా ఇచ్చికితుష శ్చిదత్ర
కవీన్ పృచ్ఛామి విద్మనే న విద్వాన్।
వి యస్తస్తమ్భ షళిమా రజాం
స్యజస్యరూపే కిమపి స్విదేకమ్॥

నేను అజ్ఞానిని. ఏమియు తెలియనివాడను. తెలుసుకొనవలయునను ఆసక్తితో జ్ఞానులను అడుగు చున్నాను. జన్మరహితుని (దేవుని) స్వరూపము కలిగిన వాడై యుండి, లోకము యొక్క ఆరు ధృవములను స్థాపించి, స్థిరపరచిన ఆ ఒక్కడు ఎవరు?

**ఋగ్వేదము 1:164:6**

**సశేషం**

# ప్రజాపతి బలియాగం



రెవ. జె. లాజరస్, జమ్మలమడుగు

**తీర్పు దిన నిర్ణయము యేసుప్రభువు రెండవ రాకడ :-**

విమర్శించు దినమొకటి సైన్యములకు అధిపతి యగు యెహోవా నియమించియున్నాడు. అప్పుడు నరుల అహంకారము అణగ ద్రొక్కబడును. మనుష్యుల గర్వము తగ్గింపబడును. ఆ దినము యెహోవా (దేవుడు) మాత్రమే ఘనత వహించును. విగ్రహములు బొత్తిగా నశించిపోవును. యెహోవా భూమిని గజగజ వణికింప లేచునప్పుడు ఆయన భీకర సన్నిధి నుండియు, ఆయన ప్రభావ మహత్యము నుండియు మనుష్యులు కొండల గుహలలో దూరుదురు. బొరియలలో దూరుదురు. బండబీటలలోను దూరవలెనన్న ఆశతో నరులు తాము పూజించుటకై చేయించుకొనిన వెండి విగ్రహములను, బంగారు విగ్రహములను ఎలుకలకును, గబ్బిలములకును పారవేయుదురు. **యెషయా 2:12,17,21**

తన మహిమతో మనుష్య కుమారుడును, ఆయన తో కూడ సమస్త దూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడైయుండును. అప్పుడు సమస్త జనులు మరియు గొప్పవారేమి మృతులైన వారందరూ ఆ సింహాసనము ఎదుట నిలువబడి యుండుట చూచితిని. అప్పుడు గ్రంథాలు విప్పబడెను. ఆ గ్రంథముల యందు వ్రాయబడియున్న వాటిని బట్టి తన క్రియల చొప్పున మృతులు తీర్పుపొందిరి. సముద్రం తనలోనున్న మృతులను అప్పగించెను. మరణమును పాతాళ లోకమును వాటి వశముననున్న మృతులనప్పగించెను. వారిలో ప్రతివారు తన క్రియచొప్పున తీర్పు పొందును. **ప్రక. 20:12.19.** ఎందుకనగా తాను జరిపించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే, చెడ్డవైనను సరే దేహముతో (శరీరముతో) జరిపించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును యేసుక్రీస్తు న్యాయపీఠము యెదుట ప్రత్యక్షము కావలెను.

**11 కొరిం 5:9-10.** గూఢమైన ప్రతి అంశమును గూర్చి దేవుడు విమర్శచేయునప్పుడు ఆయన ప్రతి క్రియను అది మంచిదే కాని, చెడ్డది గాని తీర్పులోనికి తెచ్చును. ప్రసంగి 12:14. కొందరి పాపములు తేటగా బయలుపడి న్యాయపు తీర్పునకు ముందుగా నడుచుచున్నవి. మరి కొందరి పాపములు వారివెంట వెళ్ళుచున్నవి. అటు వలె మంచి కార్యములు తేటగా బయలుపడుచున్నవి, బయలు పడనివి దాచబడనేరవు. 1 తిమోతి 5:24-25.

మానవులందరు ఆయన యెదుట పోగుచేయ బడుదురు. గొల్లవాడు మేకలోనుండి గొఱ్ఱెలను వేరుపరచు నట్లు ఆయన వారిని వేరుపరచి తనకు కుడివైపున గొర్రెలను ఎడమ వైపున మేకలను నిలువబెట్టును. అప్పుడు రాజు తనకు కుడివైపున నున్న వారిని చూచి "నాతండ్రి చేత ఆశీర్వదింపబడిన వారలారా" రండి లోకము పుట్టినది మొదలుకొని మీకొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి. నేను ఆకలిగొంటిని.

1. నాకు భోజనము పెట్టితిరి.
2. దప్పిగొంటిని నాకు దాహమిచ్చితిరి.
3. పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి.
4. దిగంబరినై యుంటిని నాకు బట్టలిచ్చితిరి.
5. రోగినై యుంటిని నన్ను చుడవచ్చితిరి.
6. చెరసాలలో నుంటిని నా యొద్దకు వచ్చితిరని

చెప్పెను.

నీతిమంతులు ప్రభువా ఎప్పుడు నీకు ఇవన్నియు చేసితిమని ఆయనను అడిగెను. అందుకు రాజు మిక్కిలి అల్పులైన ఈ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనెను. అప్పుడాయన ఎడమ వైపున నున్న వారిని చూచి శపింపబడిన వారలారా నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి. అందుకాయన మిక్కిలి అల్పులైన వీరిలో ఒకనికైనను మీరు ఈలాగు చేయలేదు. కనుక నాకు చేయలేదని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని వారితో అనెను. వీరు నిత్య

శిక్షకును, నీతిమంతులు నిత్య జీవమునకును (మోక్షము) పోవుదురు. **మత్తయి 25:31.** మానవ సేవయే మాధవ సేవ కాని జీవము లేని విగ్రహములకు సేవ చేయుట (ఆత్మీయరీతిగా అది అపచారమై యున్నది.)

**మానవుని నరకమునకు చేర్చు కార్యములు**

వెలుపలి నుండి మనుష్యుని లోపలికి పోవున దేదియు వానిని అపవిత్రునిగా చేయజాలదని మీరు గ్రహింప కున్నారా? అది వాని హృదయములో (మనస్సు) ప్రవేశింపక కడుపులోనే ప్రవేశించి బహిర్భూమిలో విడువబడును. ఇట్లు అది భోజన పదార్ధములన్నింటిని పవిత్రపరుచును. మనుష్యుని లోపలనుండి అనగా మనుష్యుల హృదయము (మనస్సు)లో నుండి

1. దురాలోచనలు 2. జారత్వములు 3. దొంగతనములు 4. నరహత్యలు 5. వ్యభిచారములు 6. లోభము 7. చెడుత నము 8. కృత్రిమములు 9. కామవికారము 10.మత్సర ములు 11. దేవదూషణలు 12. అహంభావము 13. అవివే కమును వచ్చును.

ఈ చెడ్డవన్నియు లోపలినుండి బయలువెళ్ళి మనుష్యుని చెడ్డవానిగా చేయును. **మార్కు 7:18-23.** విగ్రహారాధనా, కలహము, క్రోధములు, కక్ష్యలు, బేధములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు **గలతి 5:19.** మనము పాపములేని వారమని చెప్పుకొనిన యెడల మనలను మనమే మోసపుచ్చు కుందుము మరియు మనలో సత్యముండదు. మన పాపాలను మనము ఒప్పుకొన్న యెడల ఆయన నమ్మతగిన వాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులుగా చేయును. అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును. **1 యోహాను 1:7-9.**

తండ్రివైన అబ్రాహామా! నాయందు కనికరపడి తన వ్రేలి కొనను నీళ్ళలో ముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము. నేను ఈ అగ్ని జ్వాలలలో యాతన పడుచున్నానని కేకలు వేసి చెప్పెను. అందుకు అబ్రాహాము కుమారుడా! నీవు నీ జీవితకాలమందు నీకిష్టమైనట్టు సుఖము అనుభవించితివి అలాగుననే లాజరు కష్టము అనుభవించె నని జ్ఞాపకము చేసుకొనుము. ఇప్పుడైతే వాడిక్కడ నెమ్మది పొందుచున్నాడు. నీవు యాతనపడుచున్నావు. లూకా 16:24,25.

నరకమున పురుగు చావదు. అగ్ని ఆరదు. మార్కు 9:48. సముద్రము తనలో ఉన్న మృతులను అప్పగించెను. మరణమును పాతాళ లోకమును వాటి వశమునున్న మృతులను అప్పగించెను. వారిలో ప్రతివాడు తమ క్రియల చొప్పున తీర్పు పొందెను. మరణమును మృతుల లోకమును అగ్ని గుండములో పడవేయబడెను. ఈ అగ్ని గుండము రెండవ మరణము (మొదటి మరణము శరీర మరణము రెండవది ఆత్మ మరణము) ఎవని పేరైనను జీవగ్రంధమందు వ్రాయబడినట్టు కనబడనియెడల వారు అగ్నిగుండములో పడవేయబడెను. ప్రకటన 20:13-15.

చాలామంది దేహముతో చేసిన పాపములు ఆత్మకు అంటవని ఇష్టమొచ్చిన దుష్టకార్యములు చేయు చుందురు. ఒక విషయము - బస్సుగాని వేరొక వాహనము ఒకనిపైబడి మనిషి మరణించిన యెడల వాహనమును కొట్టుదురా? మనిషిని కొట్టుదురా? వాహనము ప్రాణము లేనిది. దాని ప్రాణము కలిగిన మనిషి నడుపును. కనుక నడిపి ప్రాణహాని చేసిన మనిషికి శిక్ష కనుక శరీరముతో చేసిన పాపకార్యములకు ఆత్మకు శిక్ష తప్పదు. కొంత శరీరమునకు పూర్తిగా ఆత్మకు హిందూ పురాణములలో కాగుచున్న నూనెలో వేయబడుదురు. రంపముతో కోయ బడుదురు. బైబిలులో అగ్ని గుండములో వేయబడుదురు. పురుగు చావదు అగ్ని ఆరదు. ఖురానులో క్రింద అగ్ని పరుపులు, పైన అగ్ని దుప్పట్లు వేయబడును.

**మోక్ష లోకము యొక్క ప్రత్యక్షత , పరిశుద్ధులకు ఆహ్వానము**

ఆత్మవశుడైయున్న నన్ను యెత్తయిన గొప్ప పర్వతము మీదికి కొనిపోయి యెరూషలేము అను పరిశుద్ధ పట్టణము దేవుని మహిమగలదై పరలోకమందున్న దేవుని యొద్ద నుండి దిగివచ్చుట నాకు చూపెను.

**సశేషం**

-చంటి

# లోకంతీరు

మనిషి తన తెలివి తేటలతో సంపాదించు కోవడానికే ప్రాధాన్యతనిస్తాడు. అందుకే దేవుడిచ్చే దానిని కోల్పోతాడు. మనుష్యులకున్న సమస్యలన్నింటిని దేవుడు గోటితో తీసేసేలోపే మనిషి తన తొందర పాటుతో గొడ్డలి ఉపయోగించి తీయటానికి సిద్ధమౌతాడు.

పండు తినక ముందు వారు ఎలాంటి కష్టాలు లేకుండా చీకూ చింతా లేని జీవితం గడిపారు. పంటలు పండించుకోలేదు, బట్టలు వేసుకోవాల్సిన అవసరం కూడా లేకుండా, కడుపునిండా తిని హాయిగా తోటలో నిద్రపోయే వారు. అంతేకాక ప్రతిరోజు దేవుడు వారిని పరామర్శించే వాడు. సమాధానకరమైన జీవితం వారు జీవించేవారు. వారి అవసరాలేంటో కూడా వారికి తెలియకుండా నిశ్చింతగా ఉండేవారు.

పండు తిన్నాక అప్పటి వరకు వారికి ఉన్న నిశ్చింత పోయింది. ముందుగా వారికి భయం ఆవహించింది. వారి సిగ్గు వారికి తెలిసింది. వారు తాము దిగంబరంగా ఉన్నా మని తెలిసి సిగ్గుతో, భయంతో చెట్టును ఆశ్రయించారు. దేవుని ఎదుటకు వచ్చే ధైర్యం కోల్పోయారు. నిందలు మోపు కోవడం మొదలుపెట్టారు. దేవుని సన్నిధి నుండి గెంటి వేయబడ్డారు. అబద్ధాలు, హత్యలు ఇంకా నానారకాలైన పాపాలు చేయటానికి నాంధి పలికింది. ఇదంతా ఎందుకు? దేవుడు వారికిచ్చిన జీవితాన్ని కాదని, ప్రలోభాలకి లొంగి అవసరం లేనిదానికోసం, దేవుడు వారికివ్వని దానికోసం ప్రాకులాడటమే. అది నాటి మానవుని కథ.

నేటి మానవులకి "డబ్బు" మంచిచెడ్డల తెలివినిచ్చే చెట్టులాంటిది. తన అవసరాలను తీర్చే దేవుడిని కాదని మనిషి డబ్బుని ఆశ్రయించటం దేవుని ఆజ్ఞని మీరటమే. ఈ డబ్బు సంపాదనలో దేవుడిచ్చే శాంతి సమాధానాలను, దేవుని సన్నిధిని కోల్పోయి ఈ లోకంలో నానారకాల పాపాల ను చేయడానికి దేవుడు మనిషికిచ్చిన తెలివితేటలను ఉపయోగిస్తున్నాడు. "ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము, కొందరు దానిని ఆశించి విశ్వాసము నుండి తొలగిపోయి నానా బాధలతో తమ్మును తామే పొడుచు కొనిరి" **1 తిమోతి 6:10.**

డబ్బును ప్రేమించేవారు, దేవున్ని ప్రేమించలేరు. డబ్బును ప్రేమిస్తూ దేవునికి చందాలిచ్చేవారు దేవున్ని ప్రేమించి ఇస్తున్నారా? ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు; అతడు ఒకని ద్వేషించి యొకని ప్రేమించును.... మీరు సిరికిని, దేవునికి దాసులుగా ఉండనేరరు. **మత్తయి 6:24.** కాబట్టి డబ్బును ప్రేమించే వారు తమ డబ్బుని దేవునికిస్తే దేవున్ని ప్రేమించినట్లా? తమ ఘనతకోసమో, దేవుడు ఏ కీడు రానీయకుండా ఉండటం కోసమో! ఇస్తున్నారనే అనుకోవాల్సింది.

దేవుడు మనుష్యుల నుండి డబ్బును ఆశిస్తాడా? మరి దశమభాగము విషయం ఏంటి అనే అనుమానం వస్తుంది కదా! ఎవరైనా ఒక వ్యక్తి తాను కష్టపడి పనిచేసి నందువల్ల వచ్చే డబ్బు తన ఒక్కడి కోసమే ఖర్చుపెట్టుకోడు. ఆ డబ్బుని తన కుటుంబంలోని ప్రతి ఒక్కరికోసం ఖర్చు చేస్తాడు. మరి దేవుని ప్రేమించేవారు, దేవుడు తన కుటుంబం లో ఉన్నాడు, దేవుడు తన సృష్టికర్త అని భావిస్తే తను సంపాదించే ప్రతి పైసాలో కొంత భాగం దేవుని కోసం ఖర్చుచేస్తాడు. కాబట్టి మనం దేవున్ని ప్రేమిస్తున్నామో! లేదో! మన కష్టార్జితంలో నుండి దేవునికి భాగము ఇవ్వటంలోనే తెలుస్తుంది. దేవుడు ఆరోగ్యం ఇస్తేనే కదా! ఒక మనిషి డబ్బు సంపాదించుకోగలుగుతున్నాడు. మరి మనకి ఆరోగ్యమిచ్చిన దేవునికి కృతజ్ఞతగా మన కష్టాన్ని దేవునికి పంచాలి. కాబట్టి మనిషి దేవున్ని ప్రేమిస్తున్నాడో లేదో తెలుసుకోవడానికి ఈ దశమభాగ పరీక్ష. అంతే తప్ప ఈ లోకంలో సర్వసంపదలు సృష్టించిన దేవునికి ఆ డబ్బుతో అవసరం ఏమీ ఉండదు.

క్రైస్తవులు అనగా క్రీస్తుని నమ్మిన వారు డబ్బుని ప్రేమిస్తే దేవున్ని (క్రీస్తుని) ప్రేమించినట్లేనా, అలా డబ్బుని ప్రేమిస్తూ క్రైస్తవులని చెప్పుకొనేవారు రక్షింపబడినట్లెనా? వారికి వారు కోరుకునే పరలోక రాజ్యం ప్రాప్తిసుందా? దేవున్ని మనం ఎరగటం కాదు, దేవుడు మనల్ని ఎరగాలి అప్పుడే మనకు రక్షణ. **సశేషం**

# దేవుని వాక్యమునకు గల పోలికలు

శ్రీమతి ఆలూరి నిర్మలా మాథ్యూస్

1. దేవుని వాక్యము ఆహారం వంటిది. (యిర్మియా 15:16)
2. దేవుని వాక్యము తేనె వంటిది. (కీర్తనలు 119:103)
3. దేవుని వాక్యము నీరు వంటిది. (ఎఫెసి 5:25)
4. దేవుని వాక్యము మంచు వంటిది. (ద్వితి 32:2)
5. దేవుని వాక్యము పాల వంటిది. (హెబ్రీ 5:12)
6. దేవుని వాక్యము దీపము వంటిది. (కీర్తనలు 119:105)
7. దేవుని వాక్యము చినుకుల వంటిది. (ద్వితి 32:2)
8. దేవుని వాక్యము వెలుగు వంటిది. (కీర్తనలు 119:105)
9. దేవుని వాక్యము వర్షము వంటిది. (ద్వితి 32:2)
10 దేవుని వాక్యము విత్తనము వంటిది. (లూకా 8:11)
11. దేవుని వాక్యము బంగారము వంటిది (కీ. 119:72)
12. దేవుని వాక్యము అద్దము వంటిది. (యాకోబు 1:25)
13. దేవుని వాక్యము సబ్బువంటిది. (మలాకీ 3:2)
14. దేవుని వాక్యము సుత్తి వంటిది. (యిర్మియా 23:29)
15. దేవుని వాక్యము అగ్ని వంటిది. (యిర్మియా 20:9)
16. దేవుని వాక్యము ఖడ్గము వంటిది. (ఎఫెసి 6:17)

ప్రియదేవుని బిడ్డలారా! యోహాను 1:1 ప్రకారం వాక్యం దేవుడై యుండెను. (యోహాను 1:4) వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా (యేసుక్రీస్తు) మన మధ్య నివసించెను. వాక్యము మన హృదయంలో ఉంటే పాపం చేయలేము. (కీర్తనలు 119:11) వాక్యము బ్రతికించును. (కీర్తనలు 119:25) వాక్యము బాధలో నెమ్మది నిచ్చును. (కీర్తనలు 119:50) వాక్యము ఆహారం, నీరు అని పైన చదివియున్నారు. దినం జీవించాలంటే ఆహారం, నీరు ఎంత ముఖ్యమో ఆధ్యాత్మికంగా జీవించుటకు వాక్యం కూడా అంతే ముఖ్యం అని గమనించాలి. కొలస్సి 3:16 ప్రకారం సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సృద్ధిగా నివసింపనియ్యుడి. దేవుడు అట్టికృప అనుగ్రహించును గాక! ఆమేన్..!



## ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్ట్స్) పరిచర్య



ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్ట్స్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంప గోరినచో

**99 0 88 22 365** Days

నెంబరును సంప్రదించగలరు.

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.

# యేసు ప్రభువు అల్లాతో సమానుడు

గుండాబత్తిని

నాలుగు సంవత్సరాలకు పూర్వం జాన్ మోజస్ అనే 20 సంవత్సరాల యవ్వనస్థుడు. ఒంగోలులోని నా ఆఫీసుకు వచ్చారు. అతను ఈ ప్రాంతమునకు క్రొత్త అని తెలుస్తుంది. దేవునికి భయపడేవాడు, దేవుని సేవయందు ఆసక్తిగలవానిగా అర్ధం చేసుకున్నాను.

మూడు రోజుల క్రితం "ఆత్మ" అతనిని విశాఖ నుండి ఒంగోలులో రైలు దించింది. రైలు దిగి తూర్పుగా పదిమైళ్ళు కరపత్రాలు పంచుతూ వెళితే, సముద్రము అడ్డం వచ్చింది. వెనుకకు తిరిగి ఒంగోలు దాక నడచి వచ్చి పత్రికలు పంచుతుంటే సహోదరుడు పాస్టరు మద్దిరాల బోయజుగారు నా వద్దకు తీసుకొని వచ్చారు. కరపత్రాలు పంచుతుంటే, పరాయి పట్టణంవాడని తీసుకొనివచ్చాను అన్నాడు బోయజు.

అది మొదలు జాన్ ప్రకాశ్ నా వద్దనే రెండు సంవత్సరాలు ఉన్నారు. సేవలో చాల సహకరించేవాడు. అతను విశాఖపట్టణంలో సహోదరుడు గుండాబత్తిని దేవదానంగారి వద్ద ఉండేవాడిని, దేవుని ప్రేరణవలన ఒంగోలు వచ్చాను అని చెప్పాడు. తర్వాత దేవదానంగారు రచించిన ఓ పుస్తకం నాకిచ్చాడు.

దేవదానంగారిని కలుసుకోవాలనిన ప్రయత్నాలు ఏవి ఫలించలేదు. అయితే 2010 అక్టోబరు 1వ తేది నుండి 3వ తేది వరకు విశాఖలో సహోదరుడు జయకుమార్‌గారు ఏర్పాటు చేసిన "ఆంధ్రక్రైస్తవ కవి సమ్మేళనం"లో వారిని కలుసుకున్నాను. తర్వాత వారి రచనలు చదివి, వారిని సంప్రదించి, అనుమతితో ప్రచురిస్తున్నాను.....

**యేసు ప్రభువు మానవుడు కాదు : -**

**"నేను నీకు పరిశుద్ధుడగు పుత్రునొసంగుటకై నీ ప్రభువు నుండి పంపబడిన దూతను మాత్రమే"** అని దేవ దూత పలికెను. (సుర 19:19)

పై వచనము ద్వారా తెలియునదేమనగా - దేవదూత మరియ దగ్గరకువచ్చి - అల్లా నీకు పరిశుద్ధుడైన కుమారుని ఇవ్వనున్నారని చెప్పాడు.

ఖురాను హదీసులలో - పరిశుద్ధుడనే బిరుదు ఏ మానవునికి లేదు.

సుర 12:53 లో - "మానవుడైన ప్రతివాడు తప్పక పాపం చేస్తాడు" అని వ్రాయబడింది.

సుర 22:52 ప్రకారం - ప్రతి మానవుడు, ప్రతి ప్రవక్త కూడా పాపం చేసి - దేవుని క్షమాపణ కోరిన వారే!!

జీవితములో ఎన్నడూ - పాపక్షమాపణ ప్రార్ధన చేయనివారు - యేసు ప్రభువు ఒక్కరే! ఎందుకంటే ఆయన మానవుడు కాదు కాబట్టి. అంతేగాక - పాపములను క్షమించే అధికారము తనకుందని యేసు ప్రభువు చెప్పారు. (మత్తయి 9:6)

పాపములను క్షమించే అధికారం దేవునిది. యేసు ప్రభువు దేవునితో సమానుడు కావున ఆ అధికారం ఆయనకు దేవుడు ఇచ్చాడు.

2. మీ పై నియమింపబడియున్న మృత్యుదేవత మీ ప్రాణమును తీసుకొని పోవును..... (సుర 32:11)

పై వచనం ప్రకారం - మరణదూత మరణ సమయములో - మానవులను ఈ లోకములో నుండి తీసుకొనిపోతుంది. కాని యేసు ప్రభువును మరణదూత ఈ లోకములో నుండి తీసుకొని పోలేదు. అల్లా నేరుగా యేసు ప్రభువును తన యొద్దకు ఎత్తుకున్నారు(సుర 3:55) ఎందుకంటే యేసు ప్రభువు మానవుడు కాదు కాబట్టి.

3. ఎవరు నరకములో పడుటకు ఎక్కువ అర్హులో వారు మాకు బాగుగా తెలియును. మీలో ప్రతివాడును దానిని దాటవలసియున్నది. ఇది నీ ప్రభువు నియమించినట్టి వాగ్దానము. తప్పక అయి తీరును. ఆ పిదప భయభక్తులు గలవారిని రక్షింతును. దుర్మార్గులు మోకాళ్ళ పైబడి యుండు నట్లుగా అందు వదలుదుము. (సుర 19:70-72)

పైవచనం ద్వారా తెలియునదేమనగా, మానవులు

అందరు మరణించిన తరువాత నరకానికి వెళతారు. తరువాత భక్తిగలవారు మాత్రమే కొంతకాలం పాప విమోచన కొరకు నరకములో కాలి, తర్వాత స్వర్గానికి వెళతారు.

యేసు ప్రభువు ఈ విధంగా స్వర్గానికి వెళ్ళలేదు, నేరుగా అల్లా యొద్దకు వెళ్ళారు (సుర 3:55) ఎందుకంటే ఆయన మానవుడు కాదు కాబట్టి.

4. సుర 57:18 ప్రకారం – భక్తులైన స్త్రీ పురుషులు స్వర్గానికి వెళతారు. సుర 44 : 51– 56; 56:12–24 వచనాల ప్రకారం స్వర్గవనాలలో వివాహాలు, లైంగిక ఆనందాలు, సారాయి, మాంసము లభిస్తాయి. కాని యేసు ప్రభువు ఆ స్వర్గవనాలలోనికి వెళ్ళలేదు. నేరుగా అల్లా సన్నిధానానికి వెళ్ళారు. ఎందుకంటే ఆయన మానవుడు కాదు కాబట్టి.

5. దేవుని గూర్చి చెప్పుటకు ప్రవక్తలు పుడతారు గాని, ఒక ప్రవక్తను పరిచయం చేయుటకు మరొక ప్రవక్త పుట్టడు. కాని, యేసు ప్రభువును పరిచయము చేయుటకు యాహ్యా ప్రవక్త పుట్టడం విశేషం (సుర 3:39) ఎందుకంటే యేసు ప్రభువు అల్లాతో సమానుడు కాబట్టి.

6. మరియు – మర్యము కుమారుని గూర్చిన విషయము చెప్పబడినపుడు – నీ కులము వారు దానివలన కేకలు వేయసాగిరి. మరేమి! మా దైవములు మేలా? లేక అతడు మేలా? అని పలుకసాగిరి... (సుర 43:57,58)

పై వచనము ద్వారా తెలుయునదేమనగా – మహమ్మద్ గారు – యేసు ప్రభువును గూర్చి ఏ విషయం చెప్పారో ఇక్కడ చెప్పబడలేదు. అయితే ప్రజలు మాత్రం మా దేవుళ్ళు మేలా? యేసు మేలా? అన్నారు. వారి మాటలను బట్టి చూడగా యేసు ప్రభువు అల్లాకి సాదృశ్యమని మహమ్మద్ గారు చెప్పారని అర్థమగుచున్నది.

సహీ ఇంటర్నేషనల్ ఖురానులో – ఈ వచనాలకు వివరణ ఇచ్చారు. వారేమన్నారంటే – అల్లా సృష్టిలో అల్లాతో పాటు పూజింపబడుచూ ఉన్నవారు (పాయింట్ 13:41)

ఇందు మూలముగా కూడా యేసు ప్రభువు అల్లాతో సమానంగా పూజార్హుడని తెలియుచున్నది.

7. సైతానును సంహరించగల శక్తిమంతుడు – యేసుప్రభువు ఒక్కరే! ఎలాగంటే,

ఇస్లాం ప్రవక్త బ్రతికియున్న రోజులలో, తరచుగా సైతానును గురించి హెచ్చరించేవారు. ఒక సమయములో అల్‌సైద్ అనేవాడు. ఎక్కువగా చెడుపనులు చేసేవాడు. అతనినే సైతాను అనుకొని, ఉమర్ అనే వ్యక్తి అతనిని చంపుటకు మహమ్మద్ గారిని అనుమతి అడుగుతారు. అప్పుడు ఆయన ఏమన్నారంటే : "అతడే సైతాను అయితే సైతానును చంపుటకు నీవు సరిజోడి కానేరవు. సైతానును చంపగల సమర్థుడు యేసు ఒక్కరే!" సహీ ముస్లిం – 6990, 6991

8. యేసు ప్రభువు ఈ లోకానికి న్యాయాధిపతిగ వస్తారు.

అబుహురైరా కథనం ప్రకారం దైవప్రవక్త ఇట్లన్నారు. మరియ కుమారుడైన యేసు మీ మధ్యకు న్యాయాధిపతిగా వస్తారు.

సహీ బుఖారి4V 55BK - 658Hds

లోకానికి తీర్పుతీర్చే అధికారం అల్లాది. ఆయన తన అధికారం యేసు ప్రభువునకిస్తున్నారు. దీనినిబట్టి యేసు ప్రభువు అల్లాతో సమానుడని తెలియుచున్నది.

9. యేసు ప్రభువు ఈ లోకానికి రారాజుగా వస్తారు.

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం :– దైవ ప్రవక్త (స) ఈ విధంగా తెలిపారు, "నా ప్రాణం ఎవరి ఆధీనంలో ఉందో ఆ దేవుని సాక్ష్యం! త్వరలోనే మర్యమ్ కుమారుడు (హజ్రత్ ఈసా అలైహిస్సలాం) రాజ్యాధినేతగా మీ మధ్య అవతరిస్తారు. అప్పుడాయన సిలువను విరగ్గొడ తారు, సూకర సంహారం చేస్తారు. జిజియ పన్నును రద్దు చేస్తారు. సిరిసంపదలు అపరిమితంగా వచ్చి పడతాయి. దాంతో దానం చేయగోరినా దాన్ని స్వీకరించేవారు ఉండరు"

(సహీ బుఖారీ :34వ ప్రకరణం – అల్‌బయూ, 102వఅధ్యాయం – ఖతలిల్ ఖంజీర్)

యేసు ప్రభువు రెండవసారి ఈ లోకానికి వచ్చి న్యాయతీర్పు జరిగించి, యావత్తు లోకాన్ని పరిపాలిస్తారు. ఇది ఒక మానవునికి సాధ్యమా? పరిపాలనాధికారం అల్లాది. యేసు ప్రభువు అల్లాతో సమానుడు కావున, అల్లా తన అధికారాలన్నీ యేసు ప్రభువునకు బదలాయిస్తున్నారు.

# ఫాదర్ హెయ్యర్ (1793 - 1873)

**(ఆంధ్రలో సేవ 1842 - 1871)**

బడిపిల్లలను చెట్ల నీడన సమావేశపరచి వారికి చిన్న చిన్న బహుమతులను పంచిపెట్టేవాడు. నీడ గల చెట్ల క్రింద కూర్చొండబెట్టి వారికి వాక్యములను, కథలను బోధించుచు, ప్రార్ధనలు చేసాడు. తత్ఫలితముగ ఒక రోజున (1849 ఫిబ్రవరి 12న) 22 మంది పురుషులు, స్త్రీలు, పిల్లలకు బాప్తీస్మమిచ్చుట జరిగినది. అదే సంవత్సరం పోలేపల్లిలో ఒక బడి స్థాపించబడింది.

ఇది ఒక గొప్ప విజయము. ఆ విజయమునకు ముఖ్యకారకుడు పోలేపల్లి గ్రామమునకు చెందిన మాలపాటి జాన్. ఇతడు సాత్వీకము, దీనమనస్సుగల విశ్వాసి, తెలుగు నాట ఆంధ్రలూథరన్ సంఘ స్థాపనకు ప్రథమ కారకుడును గుంటూరు కలెక్టరైన హడల్‌స్టన్ హెన్రీ స్టోక్స్‌తో సమానమైన వాడు మాలపాటి జాన్ అని చెప్పవచ్చును. లూథరన్ క్రైస్తవ సంఘమునకు జాన్ చిరస్మరణీయుడు. అతని ద్వారా దేవుడు గొప్ప కార్యాలు చేశాడు. అపోస్తలుడైన పౌలువలె (అపో.కా. 9:15) జాన్ కూడా అన్యులైన హిందువుల యెదుట యేసు ప్రభుని నామమును భరించి, ఆయన ఏర్పరచుకొనిన సాధనమై యున్నాడనుట అతిశయోక్తి కానేరదు. ఈ పర్యటన సుమారు ఆరువారముల పాటు జరిగినది. గుంటూరు తిరిగి వచ్చిన హెయ్యరు తన విజయ యాత్రను స్టోక్స్ గారికి చెప్పినప్పుడు ఆయన ఎంతో సంతోషముతో పులకితుడై, పల్నాడులో ఒక మిషను ఇల్లు కూడా కట్టించాడు.

నర్సారావుపేట సమీపమున గల కోటప్పకొండ వద్ద ప్రతి యేటా తిరునాళ్ళు జరుగుతుంటాయి. చుట్టుప్రక్కల ప్రాంతముల నుండియు, దూరప్రాంతముల నుండియు సుమారు 30 నుండి 40 వేలమంది యాత్రికులు ఆ తిరునాళ్ళకు వచ్చుట పరిపాటి. తిరునాళ్ళు జరుగు దినములలో హెయ్యరు గారు అచ్చటకు వెళ్ళి, అక్కడకు వచ్చిన అశేష ప్రజానీకమునకు క్రీస్తే నిజమైన రక్షకుడని సువార్త ప్రకటించేవాడు. ఇది హెయ్యరు యొక్క సాహస కార్యము. క్రీ.శ. 1849లో మరల పల్నాడు వెళ్ళినాడు. విపరీతమైన ఎండలు, తీవ్రమైన జ్వరములు ప్రజలను పీడించుచున్నవి. వాటిని లెక్కచేయక, అతిపేదజీవితము జీవించుచు, సువార్తను నిర్విరామముగా బోధించి ఏప్రియల్ 12, 1849న గురజాల చేరినాడు. గురజాల అమెరికన్ ఇవాంజెలికల్ లూథరన్ మిషనువారికి ఇండియాలో రెండవ కేంద్రమైనది. స్టోక్స్‌గారి సహాయముతో గురజాలలో ఒక మిషను ఇల్లు 1849 ఏప్రియల్‌లో కట్టించినాడు. మే 1849లో పోలేపల్లిలో నివసించుచున్న పదకొండు మంది పెద్దలకు, చిన్నలకు బాప్తీస్మమిచ్చాడు. 1849 చివరకు 32 పెద్దలకు, 24 పిల్లలకు, 1850లో 126 పెద్దలకు, చిన్నలకు బాప్తిస్మమిచ్చాడు. గురజాలను కేంద్రముగా చేసుకొని పోలేపల్లి, వెల్దుర్తి, మాచర్ల మొదలగు గ్రామములలో క్రైస్తవ సంఘములను స్థాపించి, దేవాలయాలను కూడా కట్టించారు. 34మంది పెద్దలకు, 24మంది చిన్నలకు బాప్తీస్మమిచ్చుట జరిగినది. ఇది మరియొక విజయం. పిల్లలకు పాఠశాలలను స్థాపించి, సుమారు వందమందికి పైగా బాలబాలికలకు విద్యను బోధించుచుండెను. సమూయేలును వెల్దుర్తి, యోహానును పోలేపల్లి, దేవశిఖామణిని గురజాల, యాకోబును తుమురుకోట బడులలో ఉపాధ్యాయులుగా నియమించెను. సాంఘిక సవాళ్ళను ఎదుర్కొనుచు, వైద్య సేవలనందించుచూ 126 మంది, పెద్దలకు, పిల్లలకు 1850లో బాప్తీస్మమిచ్చెను.

సుమారు 200 మంది వ్యాధిగ్రస్తులకు వైద్య చికిత్స చేశాడు హెయ్యరు. ప్రభువు తన కార్యములను ఎంత ఆశ్చర్య ముగా జరిపించుచుకొనుచున్నాడో చూడండి. అతి స్వల్ప కాలములో హెయ్యరు సాధించిన విజయ పరంపలకు ఆశ్చర్య చకితులైన ఇతర సంఘములకు చెందిన మిషనరీలు హెయ్యరును స్వయముగా దర్శించి అభినందించారు. 1849 ఏప్రిల్ నుండి 1853 ఫిబ్రవరి మధ్య కాలములో హెయ్యరు పోలెపల్లిలో 80, వెల్దుర్తిలో 84, కోలగట్లలో 20, మాచర్లలో 4, అడిగొప్పులలో 19, మోపర్రులో 5, వరహాపురంలో

31, గురజాలలో 30 మందికి (మొత్తము 272) బాప్తీస్మములు ఇచ్చాడు.

ఈ విజయ పరంపరలకు ఉప్పొంగిపోయిన స్టోక్స్ గారు ఒక ప్రకటన చేశారు. అమెరికా సినడు వారు హయ్యరుకు సహకారిగా ఒక మిషనరీని పంపించినచో ఆయన ఖర్చుకుగాను రూ. 500/–లు, మిషనరీ దంపతులైతే రూ. 800/–లు విరాళముగా ఇచ్చెదనని తన ఔదార్యమును ప్రకటించెను. "నీ ఇంటిని గూర్చిన ఆసక్తి నన్ను భక్షించుచున్నదంటే (కీర్తనలు 69:9) ఇదియే కదా! ఇట్టి ఆసక్తి మనకున్నదా?" ప్రశ్నించుకుందాము. హయ్యరు పోలేపల్లి, కుమురుకోట, వెల్దుర్తి గ్రామములలో స్థాపించిన బడులను యోహాను, యాకోబు, సమూయేలను వారు నడిపించుచుండిరని తెలుసుకున్నాము కదా! దేవుని రాజ్యవ్యాప్తికి కృషి చేయుటతో పాటు పామరులైన ప్రజలకు అందునా వెనుకబడిన వర్గముల వారికి విధ్యాభ్యాసమందు అధిక శ్రద్ధను తీసుకొన్నాడు హయ్యరు. ఒక రకంగా చూస్తే విద్యకు పెద్దపీట వేశాడని చెప్పవచ్చును. విద్యద్వారానే వారిలో మార్పు రాగలదు. విద్యను నేర్చుకొనుట ద్వారా దేవుని చేరగలరని హయ్యరు విశ్వసించాడు.

1851 ఫిబ్రవరిలో గురజాలలో మిషను బోర్డింగు స్కూలును బాలబాలికల కొరకు హయ్యరు స్థాపించెను. గురజాలలో 70 ఎకరముల భూమిని కొని దాని చుట్టు రాతిగోడ కట్టించెను. దానిలో నున్న వాగును ఉపయోగించి రకరకాల పండ్ల చెట్లను వరి, గోధుమ, పత్తి మొదలగు పంటలను పండించెను. (ప్రసంగి 2:5,6) 1851 ఫిబ్రవరిలో ఇక్కడ మొదటి బోర్డింగు స్కూలును స్థాపించాడు. ఈ ప్రాంతములోని క్రైస్తవులు చేతిమగ్గముల ద్వారా బట్టలు నేయుట కద్దు. చేతి మగ్గములకు బదులు యంత్ర సహాయముచే పనిచేయు "పవర్‌లూమ్స్" కొనుగోలు చేసి వారికి ఇవ్వవలెనని ప్రయత్నించాడు. ప్రత్యేక క్రైస్తవ గ్రామాలను నిర్మించి, వానిలోని క్రైస్తవులు వస్త్ర పరిశ్రమలో అభివృద్ధి పొందవలెనని ఆశించాడు. అయితే ఆర్థిక మాంద్యము వలన ఆ ప్రయత్నం బెడిసికొట్టింది. ఏది ఏమైనా క్రైస్తవ కుటుంబాలను స్వయంపోషకముగా చేయవలెనని, తద్వారా క్రైస్తవ సంఘమును స్వయంపోషకము గావించాలని కాంక్షించాడు.

సువార్త ప్రచారము నిమిత్తము ఏ గ్రామమునకు వెళ్ళినా, తనకవసరమగు ఆహార పానీయములను, టార్చిలైటు, కుర్చీ, దుప్పట్లు, దిండు, ప్లేట్లు తన వెంట తీసుకొని వెళ్ళేవాడు. చాపపై పరుండేవాడు. ఒంటరి జీవితమునకు అలవాటుపడిన హయ్యరు ఇతరులకు బాధాకరముగా ఉండుటకిష్టపడే వారు కాదు. పల్లెలలోను, పట్టణములలోను కలరావ్యాధి విలయతాండవం చేయుచున్న దినములలో కూడ సువార్త ప్రచారము ఆపలేదు. అనేక గ్రామాలను దర్శించి, సువార్తను బోధించాడు. రాత్రి సమయములలో ఒక పెట్టెలో పరుండి నిద్రించేవాడు. ఉదయంకాగానే లేచి ఆ పెట్టెపైకెక్కి "ఓ మరణమా, నీ విజయమెక్కడ? ఓ మరణమా, నీ ముల్లెక్కడ?" (1 కొరిథీ 15:55) అని ప్రశ్నించేవాడట. తన ప్రాణమును కూడ లెక్కచేయక సువార్త ప్రచారం గావించాడు. శని, ఆదివారములలో క్రైస్తవులు, క్రైస్తవేతరులు కూడ ఆయన యొద్దకు వచ్చేవారు. వారికి బియ్యము, పప్పులు, కారం మొదలగు వెచ్చములను ఉచితముగా ఇచ్చి పంపించేవాడు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు విందు చేసేవాడు. అనంతరం వారికి పాటలు, ప్రార్థన నేర్పించేవాడు. పుస్తకములను బహుకరించేవాడు. ఇదియే నేటి ఉచిత విద్యావిధానమని చెప్పవచ్చును. ఈ విధముగా వారి శారీరక ఆత్మీయ అవసరాలను తీర్చేవాడు. ఇదియే సంపూర్ణ సువార్త వెనుకబడిన వర్గముల ప్రజలకు ఆయన చేసిన సేవ, చెప్పించిన విద్య బ్రాహ్మణులను సహితం ఆశ్చర్య పరచింది. ఏదియేమైనా విద్య, వైద్యసేవల ద్వారా ప్రజలకు చేరువైనాడు హయ్యరు.

వాలెట్ దొరగారు ఉత్తర జర్మనీ మిషనరీ సొసైటీకి చెందినవారు. ఈ సొసైటీ ఇండియాలో సేవచేయుటకు మిషనరీలను పంపించుటకు నిర్ణయించుకొన్నది. తత్ఫలితముగ రెవ. లూయిస్ మెన్నోవాలెట్‌గారు 1843 అక్టోబరు 2న మద్రాసునకు వచ్చిరి. ఆ విషయము తెలుసుకొన్న హయ్యరుగారు, వాలెట్‌గారిని గుంటూరునకు ఫిబ్రవరి 1844న ఆహ్వానించారు.

**సశేషం**

## మీ జీవితానికో అద్భుతం అవసరమా?

అలాగైతే గుంటూరు, కన్నావారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు జరిగే**

ప్రజలందరికీ **సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.
అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు
(9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన)

**బిషప్ డా॥శాంతవర్ధన్ గారు** శమిచ్చి
ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్,C.S.i ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.
ప్రతి సోమవారం ఉదయం **గం.6-30 ని.లకు "అద్భుతఘడియ"** T.V కార్యక్రమం '**శుభవార్త**' T.V ఛానల్లో వెలువడును.
అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.
Web:www.goodnewsmessengers.org.in

**FOR FREE CORRESPONDENCE COURSES WRITE TODAY**

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318,
GUNTUR-522004 (CELL:9959952838)
Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**
(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)
ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.
మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318,
గుంటూరు-522004 (ఫోన్:9959952838)

**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**
**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

**For your**
**VIDEO & AUDIO NEEDS VISIT**
**JAKIE DIGITALS,**
**VIJAYAWADA-520010**


# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తికుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తికులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసెదము.**



## క్విజ్ డిశెంబర్ నెల ప్రశ్నలు 69

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే
ఈ శీర్షిక ఉద్దేశ్యం.

# సామెతలు 21 నుండి 31 వరకు

**సామెతలు జ్ఞాని అయిన సొలొమోను లోకజ్ఞానము, మరియు దైవ జ్ఞానమును గురించి వ్రాయబడిన గ్రంథము.**

**1. (ఎ) ఏ తండ్రికి అధిక సంతోషము కలుగును?**

**(బి) ఏ తండ్రికి అపకీర్తి వచ్చును?**

**2. "ఇంట గెలిచి రచ్చగెలువు" అనునది మన సామెత, కాని సొలోమోను యొక్క "రచ్చ గెలిచి ఇంట గెలువు" అనిన సామెత ఎక్కడ చెప్పబడిందో కనిపెట్టండి?**

### నవంబర్ నెల ప్రశ్నలకు జవాబులు:

**1. ఎఫెసీ 5 – 23 ప్రకారము శిరస్సైన పురుషునికి భార్య శరీరము మాత్రమే. కాని యోగ్యురాలు పెనిమిటికి శరీరము మాత్రమే కాదు మరేమిటి?**

**జవాబు** : యోగ్యురాలు పెనిమిటికి కిరీటము.

**(సామెతలు 12:4)**

**2. శరీరమునకు ఆకారమునిచ్చు ఎముకలకు, (ఎ) పుష్టి, (బి) ఆరోగ్యము, (సి) కుళ్ళు మరియు (డి) వాటిని ఎండిపోవజేయునవి ఏమిటి?**

**జవాబు** : (ఎ) మంచి సమాచారము ఎముకలకు పుష్టి ఇచ్చును. (బి) ఇంపైన మాటలు ఎముకలకు ఆరోగ్యము. (సి) మత్సరము ఎముకలకు కుళ్ళు. (డి) నలిగిన మనస్సు ఎముకలను ఎండిపోజేయును. **(సామెతలు 15:30., 16:24., 14:30., 17:22)**

**జవాబులు ప్రయత్నించిన వారు :**

**శ్రీమతి నిర్మలా మ్యాథ్యూస్ (ఒంగోలు)**
**శ్రీమతి జి. అన్నమ్మడానియేలు (నరసరావుపేట)**
**శ్రీమతి శాంతాగ్రేస్ (మచిలీపట్నం)**
**పాల్వాయి ధర్మేష్ (అమీనపురం)**
**శ్రీమతి పి.యమ్. సుశీల రాజారావు (నరసరావు పేట)**
**సి.హెచ్. సంపూర్ణ సాల్మన్ (నరసరావు పేట)**
**డి. అబ్రాహాం శామ్యూల్‌శర్మ (నిడుబ్రోలు)**
**బి. ఆంధ్ర (నిడదవోలు)**
**టి. క్రిష్టియానమ్మ (నందికొట్కూరు)**

### ఈ నెల పోషకులు :

| | | |
|---|---|---|
| శ్రీమతి స్వతంత్ర కుమారి | రాజమండ్రి | 2000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | వరంగల్ | 1000 |
| శ్రీ జడ్.సి. దేవదానం | కర్నూలు | 1000 |
| బిషప్.డా॥ఎమ్.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| డా॥ పిక్కిలి హుస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| అపో॥ ఎబినేజర్ | హైదరాబాదు | 500 |
| డా॥ డేవిడ్‌సన్ | చీరాల | 500 |
| శ్రీమతి నిర్మల మాథ్యూస్ | ఒంగోలు | 500 |
| శ్రీ నిమ్మగడ్డ సుధీర్ | హైదరాబాదు | 500 |
| శ్రీ లిల్లీ సుందరం | ఒంగోలు | 500 |
| రెవ.రావూరి కృపారావు | బాపట్ల | 200 |
| శ్రీ అన్నాజీరావు | బాపట్ల | 200 |
| శ్రీ జాన్‌రబ్బీ | భీమిలి | 200 |
| శ్రీమతి శారా అబ్రాహాం | కాకినాడ | 200 |
| శ్రీ పీటర్ రాజ్ కొడవటికంటి | నర్సారావుపేట | 200 |
| ప్రసన్న భారతి | ఒంగోలు | 200 |
| శ్రీ టెంటు శేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీమతి యమ్.చంద్రకళ బోయోజు | ఒంగోలు | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 200 |

పెద్ద కథ

# విశ్వాసంలో మరో మెట్టు 14

'ఔను! అది మంచి పనేగా' అన్నాడు డాక్టర్ హుస్సేనయ్య.

'అట్లా అయితే మీరు యేసుప్రభువును గురించి తెలుసుకోవాలిగా' అన్నాడు సామ్యేలు.

డాక్టరుగారు ఏదో అన్నాడు. చివరి ముగింపులో 'నీకు తెలుసా?' అనేది మాత్రం సామ్యేలుకు వినిపించింది. మళ్ళీ చెప్పమని డాక్టరుగారిని సామ్యేలు అడగలేదు. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతినెల సామ్యేలుకు వెయ్యి రూపాయలు ఇస్తూనే ఉన్నాడు. "హన్నాకృప"కు వాగ్దానము చేయబడిన మొదటి సహాయము అదే. సామ్యేలుకు మొదటి జీతం అందించిన డాక్టరు హుస్సేనయ్యగారి చేతులు మీదుగానే హన్నాకృపకు మొదటి ఆర్థిక సహాయం హామీ కూడా వచ్చింది.

ఒక శనివారం రాత్రి హుస్సేనయ్యగారు, సామ్యేలు రూములో చాప పరుచుకొని భోజనము చేస్తూ మాట్లాడుకొనే సమయములో సామ్యేలు రచనల విషయం ప్రస్తావన వచ్చింది. పుస్తకముల ప్రింటింగ్ విషయం ప్రస్తావన వచ్చినప్పుడు ఏ పుస్తకమైనా అంటే పేజీలు పెరిగితే వెయ్యి పెరుగుతుంది. పేజీలు తగ్గితే ఓ వెయ్యి తగ్గుతుంది. అటు ఇటుగా ఏ పుస్తకమైనా వెయ్యి ప్రతులకు పాతికవేలు కావాల్సి ఉంటుంది. కాని మన డబ్బులు అయితే పాతికవేలు. అదే మీ పెద్దమ్మాయి అమెరికాలో ఉన్న అరుణమ్మ డబ్బులైతే! వాళ్ళ డబ్బులు 600డాలర్లు సరిపోతాయి అన్నాడు సామ్యేలు.

వాళ్ళ డబ్బులతో మనకేమి పనిలే అని చాపమీద నుండి లేచారు. ఆ రాత్రి నిద్రపోయిన తర్వాత ఉదయం అయిదు గంటలకు సామ్యేలు గిద్దలూరు బయలుదేరే సమయానికి డాక్టరుగారు 25వేలు తీసుకొని వచ్చి, సామ్యేలు చేతులో పెట్టి ఓ పుస్తకం ప్రింటు చేయించు అన్నాడు.

"అపోస్తలుడు" పుస్తకములో డాక్టర్.హుస్సేనయ్య గారి జీవితము క్లుప్తంగా వ్రాయలనుకున్నాడు సామ్యేలు.

హుస్సేనయ్యగారు జన్మించిన 21 రోజులకు తండ్రి చనిపోయారు. తల్లి అధైర్యపడక తన కుమారుని చదివించటానికి పొలం పనిచేసింది. హుస్సేనయ్యగారు ఏడవతరగతి చదివేటప్పుడు రోజుకు అర్థరూపాయ కూలికి మూడురోజులు పొలం పనిచేసి "ప్రసాద్" పెన్ను కొనుక్కున్నాడు. ఆ పెన్‌తోనే యమ్.బి.బి.యస్. పరీక్షలు వ్రాశాడు. తన కొడుకు గవర్నమెంటు డాక్టరుగా చూడాలను కున్నది, చూసింది.

ఆయన రిటైరైనప్పుడు ఆయనకు బేస్తవారిపేట ప్రజలు సన్మానం చెయ్యటం చూచింది. ఆ రాత్రి నిద్రపోయి తెల్లవారి నిద్రలేవలేదు. 1981లో సామ్యేలు డ్రైవర్‌గా వచ్చినప్పటినుండి సామ్యేలును కూడ తన కుమారునివలె ప్రేమించింది ఆ తల్లి.

డా. హుస్సేయ్యగారు ఇచ్చిన పాతికవేలు తీసుకొని విజయవాడ వెళ్ళి గ్రేస్ గ్రాఫిక్స్ ఇందుపల్లి శ్యాంబాబుగారి చేతికి ఇచ్చాడు సామ్యేలు. అపోస్తులుడు, మడిమెను పట్టు కొనినవాడు పుస్తకాలు ప్రింటు చెయ్యమన్నాడు. అందువలన శ్యాంబాబుగారికి కొన్నివేలు అప్పులో పడ్డాడు సామ్యేలు. అదే విధంగా శ్యాంబాబు, సామ్యేలుకు ప్రింటు చేయించిన ప్రతి పుస్తకముతో సామ్యేలు ఇచ్చిన డబ్బుకాక ఇంకా ఎక్కువ డబ్బులు ఖర్చు అయి శ్యాంబాబుగారికి సామ్యేలు చాల డబ్బులు బాకి పడ్డాడు.

సామ్యేలు గవర్నమెంటులో పనిచేసిన కాలమునకు పెన్షన్ వస్తుంది. అప్పుడు శ్యాంబాబుగారి బాకి తీర్చగలను అని భావించాడు.

మొట్టమొదటి పెన్షన్ కొరకు సామ్యేలు దగ్గర "వకాలత" తీసుకొనిన లాయరుగారు ఆరు సంవత్సరాలకి ఏ సంగతి తెలుపలేదు. ఎన్ని సార్లు హైదరాబాదుకి ఫోను చేసినా "ఈ జడ్జిగారు మారిపోతున్నారు – త్వరలో మీ కేసు తీసుకుంటారు" అని చెబుతూనే ఉన్నారు.

ఇప్పుడు ఒంగోలులో సామ్యేలు స్నేహితుడు

గవర్నమెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రిటైరై వచ్చాడు. సామ్యేలు పెన్షన్ కేసు సంగతిని ఆయన బావమరిది హైదరాబాదులో హైకోర్టు లాయరుకు కేసు అప్పగించాడు. అది అలానే కొనసాగుతుంది. విజయవాడ లోని గ్రేస్ గ్రాఫిక్స్ శ్యాంబాబు ప్రింటింగ్ బాకీ వేలలో పెరిగిపోతుంది. శ్యాంబాబు గారు తనలో తాను బాధపడేవాడు. కాని, విషయమంతా తెలుసు కనుక సామ్యేలును బాధపెట్టలేదు. ఆ విషయం సామ్యేలుకు మరీ బాధాకరంగ ఉండేది.

ఆ రోజులలో కిన్నెర రూబేనుగారు మార్కాపురంలో నివశించేవారు. ఆయన కుమారుడు సునీల్ ఒంగోలులో జిల్లా ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. వారిద్దరు కలసి సామ్యేలు ఇంటికి వచ్చారు. రూబేనుగారు కవి, రచయిత. ఆయనకు కావలసిన ఒక చరిత్ర పుస్తకం కొరకు సామ్యేలు దగ్గరకు వచ్చి, వెళ్తు సామ్యేలు రచనలు కొన్ని మార్కాపురం తీసుకొని వెళ్ళారు.

ఓ నెల తరువాత కొండెపోగు బాబు డేవిడ్ లివింగ్ స్టన్ అనే ఓ కాలేజి లెక్చరర్‌గారు, సామ్యేలుకు ఫోన్ చేసి 'మీ రచన అపోస్తులుడు చాల బాగుంది. మిమ్ములను చూడటానికి ఒంగోలు ఎప్పుడు రమ్మంటారు?' అని అడిగారు.

1968లో తన స్నేహితులతో కలసి సామ్యేలు శ్రీశైలం, మహానంది షికారుగా వెళ్ళాడు. అప్పుడు పూర్తిగా అన్యునివలె జీవించేవాడు సామ్యేలు. ఇప్పుడు దేవుని సేవకునిగా నంద్యాల బయలుదేరాడు.

పి.జె. పంచరత్నంగారు యస్.పి.జి. మిషన్‌లో ఫాదర్‌గా పనిచేసి రిటైరయ్యారు. వారు "హన్నాకృప" చందా దారులుగా ఉన్నారు. వారి భార్య కమలా సరోజినిదేవి ఒంగోలు వాస్తవ్యురాలు అప్పట్లో కళాశాలలో ఉత్తమ విద్యార్ధినిగా గోల్డ్‌మెడల్ పొందారు. ఉపాధ్యాయ వృత్తిలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ అవార్డు గ్రహీత. హన్నాకృపకు అప్పుడప్పుడు ఆర్టికల్స్ వ్రాస్తుండేవారు.

వారు సామ్యేలుకు నంద్యాలలో వారింట్లో ఆతిధ్యము ఇచ్చారు. పంచరత్నంగారు సామ్యేలు రచనలను చూస్తూ, ఆ పుస్తకములు ప్రింటింగ్ ఎంత అయింది? అని అడుగుతున్నారు. అప్పుడు సామ్యేలు 'మీరు ప్రింటింగ్ విషయం ఇంత శ్రద్ధగా అడుగుతున్నారు. మీ దగ్గర ఏదైనా ప్రింటింగ్ అవసరము ఉన్నదా?' అని అడిగాడు సామ్యేలు.

అప్పుడు పంచరత్నంగారు ఆయన అనేక సంవత్స రాలు కష్టించి కూర్చి, వ్రాసిన "ఆదిక్రైస్తవులు" అనే సంఘ చరిత్ర వ్రాత ప్రతిని సామ్యేలుకు చూపించారు. దానిని ప్రింటు చేయించవలెనని ఆయన కోరిక. ప్రింటింగ్ సంగతి ప్రార్ధనలో పెడుదాము, ఈ ప్రతిని నాకివ్వండి "హన్నాకృప" లో ధారావాహికముగా ప్రచురిస్తామని అడిగాడు సామ్యేలు. నాటనుండి ఆ ప్రింటు పూర్తి అయేంతవరకు "హన్నాకృప"లో ప్రచురించాడు. తర్వాత ప్రభువు కృపవలన పంచరత్నంగారు పుస్తకము చేయించారు.

తిరుగు ప్రయాణంలో మార్కాపురంలో బస్ దిగి డా.బాబు డేవిడ్ లివింగ్‌స్టన్ గారింటికి వెళ్ళి వారితో పరిచయము జరిగింది. కొండెపోగు డేవిడ్ లివింగ్‌స్టన్ గారు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, సంఘమును నడిపిస్తూ, మార్కాపురంలో క్రైస్తవ రీడింగ్ రూమ్ నడిపిస్తున్నారు. ఒంగోలు వచ్చినప్పుడల్లా సామ్యేలుని కలుసుకుంటుండే వారు. కొండెపోగు గారు అనేక ఆధ్యాత్మిక గ్రంధములు, పరిశోధనాత్మకమైనవి రచించారు.

2005వ సంవత్సరం, అక్టోబరు నెల, అయిదవ తారీఖున కొండెపోగు గారు వ్రాసిన ' అపూర్వయానం" – అది శివాజీరాజుగారి స్వర్ణదీపికలో సీరియల్‌గా ప్రచురమయింది. ఆ మహాకావ్యమును గిద్దలూరులోని సెయింట్ పాల్స్ విద్యా సంస్థల అధినేత శ్రీ గోన ఆశీర్వాదం గారికి అంకితమిచ్చే సందర్భములో సామ్యేలు చేతుల మీదుగా దానిని గోన ఆశీర్వాదముగారికి అందజేయబడు తుందని నాటి కార్యక్రమమును తెలిపే పత్రిక సామ్యేలుకు చేరింది.

తన నాలుగవ కుమారుడు "హన్నాకృప" సంపాద కుడైన నతానియేలుతో కలసి బేస్తవారిపేటలోని డాక్టరు హుస్సేనయ్యగారి ఇంటికి ఉదయం ఆరు గంటలకు చేరారు. అప్పుడు డాక్టరుగారు ఆపరేషన్ థియేటర్‌లో ఉన్నారు. స్నాన పానాదులు కానిచ్చేటప్పటికి డాక్టరుగారు నర్సింగ్ హోమ్ నుండి ఇంటికి వచ్చారు.

**(సశేషం)**

# బలపరచిన - ప్రభువు

శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్

మీలో ఉన్న నేను లోకంలో ఉన్న వాని కంటే బలవంతుణ్ని అని బలపరచిన ప్రభువు.

దేవుని నామానికి స్తోత్రములు! దేవుని సేవ విషయమై మేము ఆసక్తితో ముందుకు నడుస్తున్నాము. సేవా పరిచర్యలో ఎన్ని అటంకాలు వచ్చినా సాగిపోవాలి కాని ఆగిపోకూడదు అనుకొని పరిచర్య సాగిస్తుండగా సాతానుడు ఎంత బలహీనపరుస్తున్నను దేవుడు నేను ఉన్నాను అని అంత కంతకు కృపను విస్తరింపజేసాడు.

మా ఇంట్లో ప్రతిరోజు సాయంత్రం 7:30గం॥ నుండి 9:30గం॥ల వరకు ప్రార్ధన జరుగుతుంది. ఇట్టి ప్రార్ధనకు ఒక స్త్రీ వచ్చింది. ఆమెకు ఒక చెయ్యి ఎండి పోయింది. ఆ చెయ్యి కొరకు మంత్రాల నాశ్రయించింది. ఎన్నో ప్రయత్నాలు చేసింది. కాని బాగుపడలేదు. మన దగ్గరకు వచ్చినప్పుడు యేసయ్య ఆమెను స్వస్థపరిచాడు. ఆ కుటుంబికులు సంతోషించారు. అయితే! ఆమె ప్రార్ధించు కుంటుంటే వాళ్ళ కుమారుడు ఎగతాళిచేసేవాడు. ప్రార్ధనకు వెళ్ళవద్దు అని అవమానించడమే కాక నన్ను తిట్టెవాడంట. ఆమె వచ్చి అమ్మ నా కుమారుడు మారుమనస్సు పొందాలని ప్రార్ధించు అని చాలా బాధపడింది. నేను, నా భర్త ఆ వ్యక్తి కోసం (శేఖర్) ఆసక్తిగా ప్రార్ధించాము. ఒకసారి ఆ వ్యక్తి ప్రార్ధనకు వచ్చి అనేక ప్రశ్నలు అడిగాడు. అన్నిటికి జవాబు ఇచ్చాము. ప్రతి జవాబు యేసయ్యనే ఇచ్చాడు. అప్పటి నుండి శేఖర్ ప్రార్ధనకు రోజు వచ్చేవాడు. వాక్యాన్ని శ్రద్ధగా వినేవాడు. నా భర్త వారానికి ఒక్క రోజు బైబిల్ క్విజ్ పెట్టేవాడు. శేఖర్‌కి మొదటి బహుమతి వచ్చేది. చాలా గొప్ప విశ్వాసిగా ఉండేవాడు.

ఒక రోజు శేఖర్ – అమ్మ మీ ఇంట్లో ఈ రోజు అన్నం తింటాను అని అడిగాడు. ఎందుకు అని అను కున్నాము. వాళ్ళ కుటుంబికులందరు కూడ నర్సింహస్వామి భక్తులు వాళ్ళ వంశపు వాళ్ళంతా కలసి ఆ విగ్రహానికి గుడి కట్టించారు. రోజు ఆ విగ్రహం దగ్గర భోజనాలు, అందరు ఆ గుడిదగ్గర పూజలు చేస్తుండగా శేఖరు పోలేదు. అతడు వ్యవసాయం పని మీద పోయి మా ఇంటికి వచ్చి అన్నం తిని వెళ్ళాడు.

ఆ రాత్రి ఇంటివారు అతడిని ప్రశ్నించారు. నువ్వు ఎందుకు పూజకురాలేదు అని. అతను నేను యేసుని నమ్ముకున్నాను కాబట్టి ఈ పూజలు నాకు ఇష్టం లేదు అని అన్నాడంట.

ఆ మరుసటి రోజు ఆ ఊరికి గుండాలాగ తిరిగే వారిని పోగు చేసుకొని మేమున్న ఇంటి ముందు కూడి బండ బూతులు తిడుతున్నారు. అవన్ని మాకు తెలియదు. ఒక వ్యక్తి వచ్చి మిమ్ములను బయటకి రమ్మంటున్నారు అని చెప్పాడు. మేము ఏం జరుగుతుందని చూసేసరికి కొంత మంది గుంపు, వాళ్ళ ముందు ఉపసర్పంచులు ఉన్నారు. మమ్ములను బయటకు పిలిచారు. నేను రాను మీరు మా ఇంట్లోకి రండి అన్నాను. ఉపసర్పంచి మా ఇంట్లో మొదట కాలు పెట్టాడు ఇంక అందరు వచ్చారు.

ఉపసర్పంచి అన్నాడు 'నువ్వు పిల్లలందరికి యేసు గురించి చెప్పి పాడు చేస్తున్నావు. ఇక్కడ నుండి వెళ్ళిపొండి' అన్నారు. చాలా గొడవ చేశారు.

శేఖర్ వాళ్ళ అమ్మ మా శేఖరు ముందు ఎలా ఉన్నాడో అలానే చేసి మాకివ్వండి అన్నది. వీళ్ళు మంత్ర గాళ్ళు, బైబిల్‌కి ఏ మంత్రంచేసి ఇచ్చారో ఎప్పుడు బైబిల్ చదువుతాడు అన్నారు.

మా అబ్బాయి మా మాట వినటంలేదు. ఇంట్లో నుండి వెళ్ళిపోతాను అంటున్నాడు. మీరు వచ్చి చెప్పండి అన్నారు. సరే మీరు వెళ్ళండి మేము వస్తామన్నాము, వాళ్ళు వెళ్ళిపోయారు.

ఆ సమయంలో మేము పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేద్దామనుకున్నాము. కాని మేము ఎవని మీద ఆనుకున్నామో ఆయన సర్వశక్తిమంతుడు. మరియు ఒక బిడ్డను కనడానికి ప్రసవవేదన తప్పదు అనుకున్నాము. పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళితే

మా మీదికి వచ్చిన వాళ్ళు యేసును చూడలేరు.

మేము మా సిలువను ఎత్తుకొని వాళ్ళ మధ్యకు వెళ్ళాము. వాళ్ళు మా కోసం చూస్తున్నారు. మా ఇంటి దగ్గరకంటే వాళ్ళ ఇంటి దగ్గర చాలా మంది పోగై చోద్యం చూస్తున్నారు. ఆర్.యస్.యస్. లీడరు అక్కడకొచ్చాడు, ఎన్నో మాటలన్నారు.

శేఖర్‌ని బయటకు పిలిచి ఇప్పుడన్న ఆ మతాన్ని విడుస్తావా! లేదా! అన్నారు. శేఖర్ బ్రతికితే యేసయ్య కొరకే బ్రతుకుతాను. చనిపోయిన యేసయ్య కొరకే చనిపోతాను అన్నాడు. ఆ క్షణం నాకు భయం, సంతోషం, ఆశ్చర్యం కలిగాయి. క్రీస్తులో ఒక బలమైన విశ్వాసిని కన్నందుకు నేను గర్వించాను. దేవునికి స్తోత్రం కలుగును గాక!

ఈ సమస్యలతో నా హృదయం బ్రద్దలైనది. ఎందుకు ఈ సమస్యలు అని ఏడ్చాను, ఇంత భయంకరంగా నన్ను అవమానించాలా అని గుండె పగిలినంతగా ప్రభు సన్నిధిలో నా ఆత్మను కుమ్మరించాను. ఇంత జరిగిన ఇక్కడే ఉండలా? లేక దగ్గరలో ఉన్న మెట్‌పల్లికి వెళ్ళి ఉండ మంటావా అని ఏడ్చుకుంటూ యేసయ్యను ప్రార్థించాను. బైబిలు తీసి నాతో మాట్లాడు అని ప్రార్థించాను. యెషయా 40:9 ఒక మనిషి మనిషితో సూటిగా మాట్లాడినట్లు అనిపించింది.

సీయోను సువార్త ప్రకటించుచున్నదాన, ఉన్నత పర్వతమెక్కుము. యెరూషలేము సువార్త ప్రకటించుచున్న దానా? బలముగా ప్రకటించుము. భయపడక ప్రకటించుము ఇదిగో నీ దేవుడు అని యూద పట్టణముకు ప్రకటించుము అని ప్రభువు నాతో మాట్లాడాడు. ఆ మాటలు కూలిపోయిన నన్ను నిలబెట్టి, వెన్నుతట్టి బలపరచినవి. సిలువ దర్శనంలో నాకు ధైర్యన్నిచ్చి తెగింపును ఇచ్చినవి. కాబట్టి ఎవ్వరైన ఏమి చేయగలరు? నా ప్రాణం తీస్తాడేమో కాని నా ప్రభువు నుండి దూరపరచలేరు. ప్రభువు నుండి దూరపరిచేది నా పిరికితనం కాబట్టి ఏ విషయంలో వెనుకంజ వెయ్యకూడదు అని నిర్ణయించుకున్నాను.

5గం॥ల నుండి 6గం॥ల దాక ప్రార్థనలో ఉన్నాము. ఇంక లేచి దిగులుపడకుండా ఇంట్లో పని చేసుకొని స్కూలుకి వెళ్ళాను. సాయంత్రం ప్రార్థనకు చాలా మంది వచ్చారు. ఓదార్చటానికి కూడ చాలమంది వచ్చారు.

వాళ్ళు అన్నారు అమ్మా! ప్రొద్దున 6,7 గంటల ప్రాంతములో ఉపసర్పంచ్ గారికి యాక్సిడెంటు అయ్యింది. ఆయన ప్రాణాపాయస్థితిలో హాస్పిటల్‌లో ఉన్నారు. ఆయన హైదరాబాదుకు వెళ్ళివస్తుండగా ఆయనకు కనుమబ్బు కలిగిందంట. ఆయన ఎక్కిన కారు చెట్టుకు గుద్దుకొని ముందున్న ఛాతిలో ఎముకలన్ని చిట్లినవి అని డాక్టర్లు బ్రతకడు అని చెప్పారంట అని వాళ్ళు మాకు చెప్పారు. ఆయనకోసం మేమందరము ప్రార్థించాము.

ఆయన భార్య, బంధువులు నువ్వు ఆ మేడమ్ వాళ్ళ జోలికి ఎందుకు పోయావు? ఎవరి దేవుడు వాళ్ళకు గొప్ప. వాళ్ళ దేవుడు చాలా గొప్పవాడు అని అన్నారంట.

ఇంక మాకు ఇల్లు అద్దెకిచ్చిన వాళ్ళు ఇల్లు ఖాళీ చేయండి అని రోజు చెప్పేవాళ్ళు. సరే ఇల్లు వెతకడానికి వెళితే ఎవరూ ఇచ్చేవాళ్ళు కారు. ఈ అల్లర్ల కారణంచే ఎవరు ఇల్లు అద్దెకు ఇచ్చేవాళ్ళు కాదు. నేను నా భర్త ఇంటి కోసం తిరిగి తిరిగి ఏడుపొచ్చేది. నేను ప్రార్థించేదాన్ని ప్రభువా! మెట్‌పల్లిలో ఉంటే ఎంత బాగుంటుంది అను కుంటూ మళ్ళీ, ప్రభువా! ఈ ధనవంతులు వాళ్ళ తోటలో పనిచేసే వాళ్ళకు ఇల్లు ఇచ్చి వాళ్ళను ఎంతో బాగ చూసు కుంటారు. మరి నన్ను ఎటు పోనివ్వవు. నాకు ఉండటానికి ఇల్లు లేదు. నీ చిత్తం ఏమిటి అని ప్రార్థించాము. ముందు ఎర్ర సముద్రము, వెనుక శత్రు సైన్యము ఏమి చెయ్యలేని స్థితిలో ఇశ్రాయేలీయులు ఉన్నారు. ప్రభువు ఎర్రసముద్రాన్ని రెండు పాయలు చేసి నడిపించిన రీతిని నా కన్నీరు తుడిచి ఆశ్చర్యకరమైన రీతిలో ఆ వీధిలోనే అద్భుతము, రెండు లక్షలలో స్థలం ఏర్పాటు చేశాడు. నేను అనుకునేదాన్ని ఈ ధనవంతుల మధ్య నేను స్థలం కొనలేను. నన్ను ఈ ధనవంతుల మధ్యకు ఎందుకు తెచ్చావు? అని దిగులు పడేదాన్ని. ఒడ్డోళ్ళ వాడకు స్థలాలు తక్కువ. అక్కడ ప్రయత్నాలు చేశాను. గవర్నమెంటు భూమిలో రెండు గదులు రేకులు వేసుకుందాము అనుకున్నాను.

ఎన్నో ప్రయత్నాలు చేశాను ఎందుకంటే నా

చేతిలో డబ్బులేదు. స్థలం కొనే శక్తి నాకు లేదు. ఒక సం॥లో నా జీతంలో డబ్బుమిగిల్చి బ్యాంకులో ఉంచాను. బ్యాలెన్స్ 23 వేలు ఉన్నాయి. దానితో స్థలం రాదు. ప్రభువు అన్యాయస్థుడు కాదు, మమ్ములను పరిశీలిస్తున్నాడు. ఎన్ని శ్రమలుచ్చినా మా హృదయం ప్రభువుని ఆనుకోవడానికే ప్రయత్నించేవాళ్ళం.

మా వీధిలో చివరలో ఒక స్థలం ఉంది. ధైర్యం చేసి, ఆ స్థలం యజమానుని కలిసి నీ స్థలం కొంటాము అని అడిగాము. వాళ్ళు అమ్ముతారన్న నమ్మకము మాకు లేదు. కాని ఈ స్థలం అంతా ప్రభువు నాకు దర్శనంలో చూపించి ఇక్కడే ఉండమని అన్నాడు కదా! ప్రభువు చిత్తమైతే ఈ స్థలం నాకు యేసయ్య ఇస్తాడు అనుకొని అడిగాము. ఆయన ఒప్పుకున్నాడు. ఆ స్థలం అంతా 1,75,000లకు చెప్పాడు. మా దగ్గర అంత డబ్బులేదు. ఆ యజమానికి 10,000 అడ్వాన్స్ ఇచ్చి మీకే అమ్ముతాను ఈ స్థలం ఎవ్వరికి ఇవ్వను అని రాయించుకున్నాము. ఈ విషయం తెలిసి కొంత మంది మాకు అమ్మవద్దని ఆయనకు చెప్పారు. కాని ప్రభువు తలుపు తీయగ వేసే శక్తి ఎవ్వరికి లేదు.

మరి అంత డబ్బు ఎలా అని ఆలోచిస్తుండగా, నా ఉద్యోగంలో పర్సనల్ లోన్ యస్.బి.హెచ్. బ్యాంక్ వాళ్ళు ఇస్తున్నారని తెలిసింది. బ్యాంక్‌కి వెళ్ళి అన్ని విషయాలు తెలుసుకున్నాను. వాళ్ళు గ్యారెంటర్ కావాలి అని చెప్పారు. మా స్కూల్‌లో అందర్ని అడిగాను. వాళ్ళు నాకు గ్యారెంటర్‌గా ఉండటానికి ఇష్టంగా లేరు. ఎందుకంటే నా మీద ఈ జనం అల్లరి కారణంగా కలెక్టర్‌దాక నా గురించి ఉత్తరాలు పెట్టారు. మతప్రచారం చేస్తున్నానని న్యూస్ పేపర్ ఆంధ్ర జ్యోతికి నా విషయం తెలియజేశారు. వాళ్ళు పేపరులో వేశారు. అందువల్ల వాళ్ళు ఈమెకు గ్యారెంటర్‌గా ఉంటే ఎలా? ఉద్యోగం ఉంటుందో? ఉండదో అని ఎవ్వరు ముందుకు రాలేదు.

ఎవ్వరు చేయి విడచిన యేసు నా చెయ్యి విడువ లేదు. మనుష్యుల సహాయం వ్యర్థం. ఈ పరిస్థితులో పేతురు యేసయ్య ముఖం చూస్తు నీళ్ళ మీద నడచిన సన్నివేశంను నేను జ్ఞాపకం చేసుకుంటూ, నా పరిస్థితులను అధిగమించి ముందుకు సాగుతున్నాను. ప్రభువు నా వెన్నుతట్టి నీ పనులు నువ్వు చేసుకొనే గ్యారెంటర్‌ను పంపుతాను అని ధైర్య పరిచాడు. ఫారములు నింపడం అన్ని పనులు లోన్ కోసం నేను చేసుకుంటుంటే మా స్కూల్‌లో కొలీగ్స్ నీకు ఎవరు గ్యారెంటర్? అని అడిగారు. నేను నా యేసుప్రభువు అని చెప్పాను. యేసుప్రభువు బ్యాంక్‌కి వచ్చి సంతకం చేస్తాడా అని అడిగారు. అవును అన్నీ ఆయనే చేస్తాడు అన్నాను. వాళ్ళు ఎగతాళిగా నన్ను చూస్తున్నారు. అసలు గ్యారెంటర్‌ని ఎవర్ని పంపిస్తున్నాడో తెలియదు. కాని చాలా ధైర్యంగా ఉంది, చాలా థ్రిలింగ్‌గా ఉంది. ముందుకు ప్రభువు ఎలా ద్వారాలు తెరుస్తాడో చూడాలని ఉంది. ఫారాలు అన్ని పూర్తి అయినవి. గ్యారెంటర్ కోసం ఎదురు చూస్తున్నాను. ఒక హాస్టల్ వార్డన్ మా స్కూల్‌కి వచ్చాడు. నాకు ఆయనతో పరిచయం. ప్రతి ఒక్కరికి గ్యారెంటర్‌గా సంతకం చేస్తారా అని అడిగినట్లు ఆ వ్యక్తిని కూడ అడిగాను. ఆయన వెంటనే అది ఎంతపని మేడమ్ నేను తప్పక సహాయం చేస్తాను అన్నారు. రేపు నేను బ్యాంకుకు వెళుతున్నాను సార్! మీరు వచ్చినట్లయితే నాకు సహాయం చెయ్యవచ్చు అని చెప్పాను. ఆయన ఒప్పుకున్నారు. కాని నాకు నమ్మబుద్ధి కాలేదు. ఏదో మొహమాటానికి అన్నారు అనుకున్నాను.

జగిత్యాలలో శారద అనే యస్.ఎ. టీచర్ ఉంది. కొంచెంసేపు బ్యాంక్‌లో వ్యక్తికోసం చూసి జగిత్యాలలో శారద కోసం వెళదామనుకొని నేను బ్యాంకుకు వెళ్ళాను.

ఆ బ్యాంక్ ఫిల్ట్ ఆఫీసర్ గారు లోన్ ఇచ్చే ఆయన దగ్గరకు వెళ్ళాను. మీ గ్యారెంటర్‌ను తెచ్చారా అని అడిగారు. వస్తానన్నారు సార్! అంటుండగానే ఆ వ్యక్తి వచ్చారు. ఫీల్డ్ ఆఫీసర్‌తో మాట్లాడి ఎక్కడెక్కడ సంతకాలు పెట్టాలి సార్! అని అడిగి, సంతకాలు చేసి ఆయన ఫోటో సాలరీ సర్టిఫికెట్ ఇచ్చి ఆయనకు మీటింగ్ ఉందని త్వరగా వెళ్ళిపోయారు. నేను ఫీల్డ్ ఆఫీసర్‌గారి దగ్గర సంతకాలు పెడుతున్నప్పుడు ఆయన అమ్మ మీరు క్రైస్తవులా అని అడిగారు. అవును నేను సేవకురాలను కూడ అని చెప్పాను.

ఆయన అన్నారు అమ్మ నేను ఈ రోజు సెలవు పెడదామని సెలవు చీటి కూడ రాశాను. మిమ్మల్ని చూసిన

ప్పుడు, నువ్వు ఈమె పని అయిపోయిందాక ఎక్కడికి వెళ్ళ వద్దని యేసయ్య అన్నారు. నేను ఒక పాస్టర్‌నే! అని ఆయన సాక్ష్యాన్ని చెబుతూ, నాకు లోన్ 75,000వేలు నా అకౌంట్లో నాలుగు గంటలకు వచ్చేట్టు చేశారు.

బ్యాంక్ బుక్ తీసుకొని నేను మరుసటి రోజు స్కూల్‌కి వెళ్ళాను. అందరికి బ్యాంక్ బుక్ చూపి నా అకౌంట్లో లోన్ డబ్బు చూపించాను. ఎలా సాధ్యం లోన్ పెట్టుకున్న వారందాక డబ్బు అకౌంటులో పడదన్నారు. యేసయ్య కార్యాలు ఆశ్చర్యాలు అన్నాను. వాళ్ళు సిగ్గుతో తల దించుకున్నారు. ఇంత గొప్ప మేలు చేసిన యేసయ్యకు మహిమ కలుగును గాక! ఆమేన్..!

---

# టాక్సీ ఆపద నుండి కాపాడిన యేసు

సువార్త కేరి, కావలి

నేను మీమిళ్ళ దొరువులో రెండు సంవత్స రాలు ఉద్యోగం చేశాను. అక్కడ కూడా సింగిల్ టీచరుగానే చేశాను. ఒక రోజు బస్సు మిస్ అయ్యేటప్పటికి ఆ రూట్‌లో వెళ్ళే నలుగురు లేడీ టీచర్స్, నేను ఒక టాక్సీని పిలిచి మాట్లాడుకున్నాము. అందరమూ ఎక్కి కూర్చున్నాము. నేను డోర్ని బాగా ఆనుకొని కూర్చున్నాను. ఒక టర్నింగ్‌లో డోరు తెరుచుకొనుటచే క్రింద పడిపోయాను. టాక్సీలో ఉన్న మిగతా టీచర్స్ అందరు గట్టిగా టీచరు పడిపోయారు అని అరిచారు. డ్రైవర్ వెంటనే టాక్సీ ఆపి నా దగ్గరకు పరుగున వచ్చాడు. నేను ఈ లోపల లేచి చేతులు, కాళ్ళు దులుపుతున్నాను. నాకు ఒక చిన్న దెబ్బ కూడా తగలలేదు. మోచేతులు గాని, మోకాళ్ళు గాని ఏమి గీసుకుపోలేదు. అందరూ ఆశ్చర్యపోయారు. డ్రైవరు "అమ్మా! ఈ దినం ఎవరి మొఖం చూసావో గండం తప్పింది. నన్ను బ్రతికించావు తల్లి" అన్నాడు. సీటులో కూర్చున్నాక డోరు గట్టిగా వేశాడు డ్రైవరు.

ఈ ఆపద నుండి కాపాడిన దేవునికి స్తుతులు, స్తోత్రాలు చెల్లించుకున్నాను. ఆమేన్..!

# గుండాబత్తిని - రచనలు

1. ఇస్లాములో యేసు ప్రభువు దర్శనం
2. ఇస్లాములో యేసుప్రభువు దర్శనం (ఇంగ్లీషు)
3. ఇస్లాము మతానికి విమర్శనా కోణం
4. బైబిల్ - ఖురాన్ దర్శనాల తారతమ్యం
5. ఇస్లాంములో ఈసా సిలువ మరణం
6. ఇస్లాములో ఈసా సిలువ మరణం (ఇంగ్లీషు)
7. ముస్లిం - క్రిస్టియన్ ప్రశ్నోత్తరాలు
8. ఖురాను గ్రంథ వెలుగులో బైబిలు గ్రంథ అవసరం, ఔన్నత్యం.
9. వేదాలలో యేసు ప్రభువు దర్శనం
10. వేదాలలో యేసుప్రభువు దర్శనం (హిందీ)
11. అన్యమత ప్రచారానికి అరదండాలు
12. భవ్య వేదాలలో దివ్య జ్ఞానం
13. మతమార్పిడి వాస్తవమా?
14. పరమ గురువు ప్రభువైన యేసుక్రీస్తు
15. యేసుక్రీస్తు విదేశీ దేవుడు
16. దివ్య బ్రాహ్మణుడు ప్రభువైన యేసుక్రీస్తు
17. వేదఋషులు తెలిసికొనిన దేవుడు
18. బైబిలు గ్రంథ విశిష్టిత
19. యేసుప్రభువు - విశ్వదర్శనం
20. గుండాబత్తిని సామెతలు

**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**

# కీ॥శే॥ వై.యస్. చిన్నకొండా రెడ్డి గారు



ఈ నా 74 సం॥రాల జీవితకాలంలో 19 సం॥ రాలు తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఉన్నాను. 36సం॥ నాకు పూర్తి అయ్యేవరకు అంటే నా వివాహమైన తరువాత 17 సం॥రాల వరకు తల్లిదండ్రులతో కలిసి ఉన్నా, చాలా ఆర్థికపరమైన ఇబ్బందులకు గురి అయ్యాను. ఆ తరువాత 1949 నుండి 1970 వరకు అప్పుడప్పుడు చిన్న చిన్న ఇబ్బందులు ఎదుర్కొన్నాను. 1974 నుండి 1982 వరకు ఆర్థిక ఇబ్బందులకు గురై చాలా ఆస్తి అమ్మి బాకీలు తీర్చాను.

**శ్రమలో దేవుని కృపాహస్తం**

నేను 1953 సంవత్సరములో కర్నూలు జిల్లా కెనాల్ త్రవ్వకము కాంట్రాక్ట్ పని చేపట్టడం జరిగింది. ఆ పని నిమిత్తం పులివెందుల ప్రాంతము నుండి దాదాపు 600 మంది కూలీలను (మగవారిని, ఆడవారిని) తీసుకుని వెళ్ళాము. కెనాల్ త్రవ్వకము పని జరుగుతున్న ప్రదేశంలోని పి.డబ్ల్యు.డి. డిపార్ట్‌మెంట్ తరుపు నుండి మాకు సరైన సహకారం లేనందుచేత ఇక్కడ నుండి తీసుకుని వెళ్ళిన పనివారికి దాదాపు 3 వారములు వరకు పని చూపించలేక పోయాను. సరిగ్గా అదే సమయంలో ఆ చుట్టుప్రక్కల ఉన్న గ్రామములలో కలరా వ్యాధి సోకింది. కూలీవారు ప్రక్క పల్లెలకు వెళ్ళిరావటం వలన మా క్యాంపులోని పని వారిలో కొంతమందికి కూడా కలరా వ్యాధి సోకింది. దురదృష్ట వశాత్తు వ్యాధి తీవ్రత వలన మా క్యాంపులో 35 మంది చనిపోయారు.

అందువలన ఆ పని ప్రారంభములో నేను పెద్ద మొత్తంలో ధనం కూడా నష్టపోవలసి వచ్చింది. ఆ క్లిష్ట సమయంలో నేనెంతో తీవ్రంగా మానసిక సంక్షోభకి గురై దేవుని సన్నిధిని ఆశ్రయించాను. నేను ఒప్పుకొనిన పని కొనసాగించుటలో చాలా కష్టపడవలసి వచ్చింది. పని జరుగుతున్న స్థలానికి కూలీలను తీసుకువెళ్ళటం కూడా చాలా కష్టంగా పరిణమించింది. ఆ సంక్లిష్ట పరిస్థితులలో దేవుని సహాయం వలన తప్ప మరేవిధంగా ఈ పని కొనసాగించలేనని గ్రహించి సర్వశక్తి గల దేవుని పాదాల చెంత ప్రార్థించాము.

37వ కీర్తన 5వ వచనంలో “నీ మార్గమును యెహోవాకు అప్పగించుము, నీవు ఆయనను నమ్ముకొనుము, ఆయన నీ కార్యమును నెరవేర్చును” అన్న వాగ్దానం ప్రకారం శక్తి ప్రధాతయైన దేవుని యొద్ద విజ్ఞాపన చేసాను. నేను చేయ తలపెట్టిన ఆ కార్యభారాన్ని నా శక్తికి మించినదిగా ఉన్న సమయంలో సర్వశక్తిగల దేవుడే నా ఆశ్రయమయ్యాడు.

మానవులమైన మనము మన కార్యభారములను మన స్వంత బలము, స్వంతజ్ఞానము, స్వంతశక్తితో కాక వాటిని సకాలములో ముగించుటకు శక్తి దయచేయగల దేవుని పాదసన్నిధి చాలా అవసరమనే పని ప్రారంభించక ముందు దేవుని సాన్నిధ్యములో ధ్యానము చేసుకున్న తరువాతనే పనిలో ప్రవేశించేవాడిని. “దేవుని కోసం గొప్ప కార్యాలు చేసిన భక్తులంతా తెల్లవారుజామునే లేచి మోకరించి” ప్రార్థించినవారు. కాబట్టి మనం ఉదయమే “దేవునితో సహవాసం చేయుట” మనకెంతో మంచిది.

మానవ జీవితంలో కష్టసుఖాలు సమానంగానే ఉంటాయి. ప్రకృతిలో జరిగే అతివృష్టి, అనావృష్టి, కరువులు ఎలా సంభవిస్తాయో మానవ జీవితంలో హెచ్చుతగ్గులు అలానే వస్తాయి. అలాంటి సమయంలో ప్రభువు ఇచ్చిన ఆత్మబలంతో, ప్రార్థన శక్తితో సావధానంగా పోరాడి, నీతి, న్యాయం, సత్యం, ప్రేమ, దయాళుత్వం అనే దైవ లక్షణాలను మనం అలవర్చుకోవాలి. వీలైనంత వరకు ప్రజలందరితో సామరస్యంగా, సమాధానంగా ఉండటం ఎంతో మంచిది.

సృష్టికర్తయైన మన దేవుణ్ణి అనుదిన జీవితంలో మన భాగస్వామిగా గుర్తించి ప్రతిరోజు ముమ్మారు ప్రార్థనా జీవితం కలిగి ఉంటేనే ఆయనలో వర్ధిల్లగలుగుతాము. ఆయనను ఆత్మతోను, సత్యముతోను ఆరాధించుట అనేది మన ప్రధానకర్తవ్యముగా ప్రతి ఒక్కరూ ఈ సమయంలో తెలుసుకోవాలి.

మానవుని జీవితం అశాశ్వతం. కాని మనలో ఉన్న స్వార్థం పోవాలంటే మనం చేసే ప్రతి పనిలో పేదలను, అంగహీనులను, దిక్కులేని వారిని, తల్లిదండ్రులను

కోల్పోయిన వారిని, వితంతువులను, రోగులను మొదలైన వారందరినీ పరామర్శించి, సహాయపడడం అలవర్చు కోవాలి. అలాంటి వ్యక్తే దేవునితో సరైన సహవాసం చేయ గలడు. మన చుట్టు ప్రక్కల ఉన్నవారికి చేతనైన సహాయాన్ని చేయవలెనన్న సత్యాన్ని ప్రతి మానవుడు గ్రహించవలసి ఉన్నది. వీటిని ఆచరణలో పెట్టు ప్రతివాడు దేవునితో సహవాసము కలిగి ఉండును. ఎందుకనగా మొదటి **యోహాను 4:20** వచనంలో ఉపదేశించినట్లుగా "మనకు ఎదురుగా, మన చుట్టు ప్రక్కల ఉండు వారికి మనము చేతనైన సహాయము చేయలేని ఏ మానవుడైనను మనకు కనబడని దేవుని ప్రేమిస్తున్నామని, ఆయనను ఆరాధిస్తు న్నామని చెప్పడం భావ్యము కాదని" నా భావన.

జంతుజాలముల మీద మానవుడు విధిగా ప్రేమ చూపవలెను. వాటికి జీవం ఉన్నది గనుక బాధ, నొప్పి వగైరాలు వాటికి కూడ ఈ ప్రకృతిలో సంభవించును. దేవుడు వాటికి కూడ మనతో పాటు జీవము ఇచ్చినాడు. కాని వాటిని మానవుని ఆధీనములో ఉంచినట్లు **ఆది.కా. 1:28వ** వచనములో మనము చూడగలము. ఇదే విషయము కీర్తన కర్త అయిన దావీదు 8వ అధ్యాయంలో కూడా మానవుని చేతి క్రిందనే ప్రపంచములోని జంతుజాలమును, పక్షులు జలచరములను సమస్తసృష్టిని మానవునికి లోబడునట్లు దేవుడే నిర్ణయించాడు. అయితే "నీతిమంతుడు తన పశువుల ప్రాణమును దయతో చూచును" అని **సామెతలు 12:10**లో వ్రాయబడియున్నట్లు మనము జంతుజాలమును విధిగా ప్రేమించి వాటికి ఉపకారము చేయవలెను.

జీవరాశిపై ఇట్టి దయగలిగిన ప్రతి మానవుడు దేవునికి ఇష్టుడుగా ఉండునని నా సంపూర్ణ విశ్వసము. వీటన్నింటిని మనము ఆచరణలో పెట్టుటకు మానవులమైన మనకు మంచి మనస్సాక్షి, దయగల మనస్సు, నీతి, న్యాయము, సత్యము అవసరము. ఇవి ప్రతి మానవునిలో ఉన్న యెడల మన గ్రామములు, మన జిల్లాలు, మన దేశము శాంతి సమాధానములతో వర్ధిల్లునని నా విశ్వాసము. ఈ మాటలు చెప్పడం, చేతితో వ్రాయడం చాల సులభముగా ఉండును. కానీ వీటిని ఆచరణలో పెట్టు ప్రతివారు ఎన్నో ఇబ్బందులు, ఆభ్యంతరములు, అవమానములు ఎదుర్కొన వలసి వచ్చును.

ప్రార్థించడానిక్కూడా ఓపిక లేదు
అలసిన దేహం సొమ్మసిల్లింది
మనసంతా ఒకటే దాహం, ఒకటే ఆలోచన
ఆదమరిచి కొంతసేపు నిదురపోవాలి

ప్రార్థనకు కూడా ఓపికలేని అలసటలో
మానవ సహజమైన బలహీనత లొంగదీసిన వేళ
నిస్సంకోచంగా పడుకుని విశ్రాంతి తీసుకో
తల్లి ఒడిలో ఉన్నట్టుగా నిదురపో

నువ్వు అలసిపోయిన విషయం తండ్రికి తెలుసు
నోటిమాటల ప్రార్థనొక్కటే కాదు ఆయన్ని చేరేది
నీ హృదిలోని ప్రేమని చూడగలడాయన
ఎన్నుకున్న వాళ్ళని ఎల్లవేళలా గమనిస్తాడాయన

నీ ప్రాణాన్ని ఆయనకు అప్పగించు
ఇక భయమే లేకుండా ఆయనలో పవళించు.

**సశేషం**



# శారా అబ్రాహాము

దాదాపు రెండు సంవత్సరముల క్రితం కాకినాడ నుండి శారా అబ్రాహాము గారు ఫోను చేశారు. వారికి హైద్రాబాద్ నుండి సహోదరుడు సతీష్‌కుమార్ గారి ఆధ్యాత్మిక పత్రిక 'కల్వరి' వస్తుంది. కానీ ఈ సారి వారి కవరులో కల్వరి టెంపుల్ నుండి 'కల్వరి' పత్రిక బదులుగా 'హన్నాకృప' పత్రిక వచ్చింది. ఆమె ఆశ్చర్యపోయి నాకు ఫోను చేసి అడిగారు.

కూకట్ పల్లిలో బ్రదర్ సతీష్‌కుమార్ గారి కల్వరి టెంపుల్ వారికి ప్రతి నెల మూడు హన్నాకృప పత్రికలు నేను పంపిస్తుంటాను. కల్వరి వారితో నాకున్న అనుబంధం గురించి హన్నాకృపలో ప్రచురించి ఉన్నాము అని చెప్పాను.

సహోదరి శారాఅబ్రాహాము గారితో అప్పటినుండి ఎన్నోసార్లు ఫోనులో మాట్లాడుకొన్నాము. అయితే వారి సాక్ష్యము ఇప్పటికి ప్రచురించుట దేవుని చిత్తమయినది.

---

దేవుని నామానికి స్తోత్రములు. మేము విగ్రహారాధన పూజలు చేసుకునే యాదవ కుటింబీకులం. తిరుపతిలో మా వివాహం మా తల్లిదండ్రులు జరిపించారు. చాల చాదస్తం, ఆచార వ్యవహారాలు బాగుగా పాటించేవారు మా వాళ్ళందరూ. యేసుక్రీస్తు, ఆయన ఒక దేవుడే అని విని క్రీస్తుని పట్టించుకునేవారం కాదు. మేము తిధి, వార, మాస, నక్షత్రాలను కేలండరులో నిత్యం లెక్కచూస్తూ, ఎదురులు, దీపాలవేళ అంటూ ఇలా  చాల మూఢనమ్మకాలతో జీవించే వారము. అందచందాలకి, కులానికి, వృత్తికి, డబ్బుకి, బాగా విలువివ్వడము అలా ఉండేవి మనస్థత్వాలు.

మా పాపకి తెలియకుండానే నేను నా కిష్టమైన పేరు జ్యోతిర్మయ్ అని పెట్టాను. ఎనిమిదవ తరగతిలో హార్ట్ ప్రాబ్లం వచ్చింది. చాలా కుమిలిపోయాము, కృంగిపోయాము. కాకినాడలో జనరల్ హాస్పిటల్ కార్డియాలజిస్టు (అప్పట్లో శ్రీనివాసుగారు) జాయిన్ చేసుకున్నారు. ఇప్పట్లో ఉన్నట్లు అప్పుడు వైద్య సదుపాయములు హార్ట్ సంబంధించినవి లేవు. వాల్వు డామేజ్ అయిందని మద్రాసుగాని, రాయవేలూర్ గాని తీసుకెళ్ళమన్నారు. మాకానాడు ఆర్థిక శక్తి లేదు. మా వారు ఆర్టీసీలో అప్పుడు కండక్టర్‌గా చేసేవారు. హైద్రాబాద్ తీసుకెళ్ళమన్నారు, తీసుకెళ్ళాం. వారే నిమ్స్ హాస్పిటల్‌కి పంపి ట్రీట్‌మెంటు చేసారు. కాకినాడ జనరల్ హాస్పిటల్ నుండే కొందరి ద్వారా యేసుక్రీస్తుని తెలుసుకున్నాము. ప్రభువు గురించి విని పాపని ప్రార్థనలకి వదలి మేము మా వ్రతాలు, పూజలు చేసుకుంటాం అని నిర్ణయించే దానిని. వైద్యశాలకి వచ్చి ప్రార్థన చేసేటప్పుడు ముసుగు వేసుకోవాలి అని సిస్టర్స్ చెప్పేవారు. నేను చాలా అవమానంగా ఫీలయ్యే దానను. మూర్ఖురాలిని, లోకాను సారంగా జీవిస్తున్నాదానిని, నిజదైవం యేసే అని తెలియక అజ్ఞానంతో అలా అనేదాన్ని. హైద్రాబాద్‌లో ఆర్టీసి హాస్పిటల్ డిపార్ట్‌మెంటు వారికి ఉంది. అక్కడ కూడ దేవుని పేరు వినడమే కాదు నర్సులు ఎంతగానో ఆదరణగా, ప్రేమగా, ఆత్మీయంగా చూసేవారు. అక్కడ నేను ప్రార్థనలకి వారి సహకారాల వల్ల వెళ్ళేదానిని. అలా అలా యేసయ్యని గురించి తెలుసుకోవాలని ఆశ కలిగి ఆయన బిడ్డలలో నేను చేరాను. ముగ్గురం బాప్తీస్మము పొందాము.

నేను క్రైస్తవ్యంలోకి అడుగుపెట్టాక తెలుసుకున్న దేమనగా ప్రేమను గురించి, తగ్గింపు స్వభావము, ఇతరుల బాధలను గురించి, వారి కొరకు ప్రార్థించాలని. ఇవి ఇంత వరకు  నేను ఎవరి దగ్గర నేర్చుకోలేదు. ఎన్నో అర్చనలు, అభిషేకాలు, రుద్రాభిషేకాలు, సహస్ర నామార్చనలు, లక్ష పత్ర పూజలు, నోములు, వ్రతాలు చేసాము గాని ప్రత్యేకంగా బయటవారి గురించి, ఇరుగు పొరుగు వారి గురించి, ఇతర రోగుల గురించి,  చేయాలని నాకు తెలియదు. ఇలా బయట వారి కొరకు ప్రార్థించే విషయం నాకు చాలా నచ్చింది.

శారీరకంగా నీటమునిగి బాప్తీస్మం తీసుకున్నామే గానీ, మా ఆత్మతో కాదు. ఆత్మలో యేసయ్యకి హృదయ పూర్వకంగా స్థానం ఇవ్వలేకపోయాము. అందుకని జ్యోతిర్మయిని కాపాడుకోలేక పోయాము. హైదరాబాద్

నారాయణ గూడలో పాప సమాధి ఉంది. దేవుని గురించి చెబుతూ, ఎందరికో సువార్తను అందిస్తూ, విశ్వాసంలో ఉన్న సహోదరి సుందరమ్మగారు ఆ నాడే నాతో అన్నారు. అప్పుడు ఆమె మాటలు అర్థం కాలేదు. పాపని పోగొట్టు కున్నామని మా బంధువులు, స్నేహితులు, ఇరుగు పొరుగు వారు అందరూ అన్న మాట ఏంటంటే, “పాప కోసమే కదా! ఈ దేవునిలోకి వచ్చారు. పాప చనిపోయింది కనుక ఇక మన పూజలు మన దేవుళ్ళలోకి మరల వచ్చేయండి” అని అన్నారు. కాని, నేను యేసయ్యలో, ఆయన గురించిన బోధలలో యధార్థం తెలుసుకున్నాను. క్రీస్తు గురించి చదివిన బైబిలు వాక్యాలు నాకు బాగా నచ్చాయి. యేసుక్రీస్తు ఆయన జన్మలో పరిశుద్ధత ఉంది. ఆయన జీవించినంతకాలం పవిత్రత ఉంది. పాపం ఎరుగని పుణ్యశీలి నా ప్రాణం ఉన్నంత వరకూ ఈ నిజదేవుని విడిచిపెట్టము అని చెప్పాను.

మా రెండవ పాపకి సాతాను శక్తులు పట్టి చాలా రోగములు వచ్చి చాలా బాధపెట్టాయి. పెద్దపాప నిద్రించిన ఆరు నెలలకే ఇది నాకు పరీక్ష అని గ్రహించాను. నా విశ్వాసమే కాదు నా కుమార్తె బేబి ఏమన్నదంటే అక్కని హాస్పిటల్స్ అని, మందులనీ చాలా చోట్ల త్రిపారు కాని అక్క బ్రతకలేదు. నన్ను యేసయ్య కాపాడుతాడు శామ్యూల్ గారి చర్చిలో నన్ను ఉంచండి అని అన్నది. మా వారికి అది ఇష్టం లేకపోయినా చర్చిలో ఉంచేసాను. క్లుప్తంగా విన్నవిస్తున్నాను. మావారి కుటుంబీకులు భూత వైద్యుడి దగ్గరకి బేబిని తీసుకెళ్ళమని చాలా తీవ్రంగా చెప్పారు. మా బేబి ఉదయం ఎనిమిది గంటల సమయంలో ఎవరో ఇద్దరు, ఒక ముసలమ్మ సింహ ద్వారం వద్ద నిలబడి త్రాళ్ళతో లాగుతూ బయటకు రా!రా! అంటునారమ్మా! అని నాతో చెప్పింది. నా కంటికెవరూ కన్పించటం లేదమ్మా! అని నేనంటే, ఇదిగో ఇక్కడే ఉన్నారు కదా! నీకు కనిపించుట లేదా! అన్నది నీరసంగా చిన్న కంఠ ధ్వనితో. ఏ క్షుద్ర శక్తులు గట్టిగ పట్టుకున్నాయని నాకు భయం కలిగి యేసయ్యా ఒక బిడ్డపోయి ఆరు నెలలైంది. ఈ బిడ్డని నీ సన్నిధికి వదిలేశాను. శవంగా ఇస్తావో, సజీవురాలిగా ఇస్తావో నీ ఇష్టం. నాకు మాత్రం తట్టుకుని భరించగలిగే ఓర్పు ఇవ్వని ప్రార్థించాను.

ఆ పాపే సౌందర్య. క్రిస్టియన్ వివాహం చేసాము. అల్లుడు వివాహం నిమిత్తం బాప్తీస్మం పొంది, దేవునిలో బాగా బలపడి మంచి విశ్వాసి అయినారు. నేనైతే, కడుపు తీపికోసం గర్భశోకం రాదని, మావారు, నేను జ్యోతిర్మయి హైదరాబాదు నుండి కాకినాడ ఎ.పి. శామ్యూల్ గారి వద్దకి వచ్చి రక్షణ (1987 అక్టోబరులో) పొందాము.

నాకు లివర్‌లో రాళ్ళున్నాయని స్కానింగు(1993) లో తెలిసింది. రెండు నెలల్లో ఆపరేషను చేయకపోతే, బతికించటం కష్టం అని తేల్చి చెప్పారు. కుసుమ నర్సింగ్ హోండాక్టరు ఎన్నో పత్యాలు చేయమని, తినకూడనివి, తినాల్సినవీ, విశ్రాంతికవసరం అయిన పనులు చెప్పారు. ఆయన చెప్పిన శ్రద్ధలన్నీ గాలిలోని పొట్టువలె ఎగిరి పోయినవి. మన సజీవుడైన యేసయ్య వలన లివర్‌లో రాళ్ళుపోయినవి. డాక్టరు పరీక్షచేస్తే, రాళ్ళు లేవు. ఊపిరి తిత్తులలోనైనా, మూత్రపిండాలలోనైనా రాళ్ళు బయటకి రప్పించగలం కాని, లివర్‌లో కత్తినాటు పడనిదే రావటం అసాధ్యం. మరి ఇదేలా జరిగింది అని ఆశ్చర్యపోయారు. 17 సంవత్సరాలు పూర్తి అయింది. యేసయ్య నాకు మరల జన్మనిచ్చారు. ఆపరేషన్ లేకుండ నన్ను బ్రతికించారు. దేవునికి స్తోత్రాలు చెల్లించాను.

మా బాబుకి, మా వారికి – హిందూ వివాహం పట్ల ఇష్టం. క్రైస్తవ వివాహనికి కొందరు అంగీకరించలేదు. హిందూ వివాహం అయిన దగ్గర్నుండి మాకు చాల శోధనలు కలిగాయి. మా వారికి షుగర్ వ్యాధి ఎక్కువైపోయింది. రెండుసార్లు బొటనవ్రేలిపై జోడు కరిచినందువల్ల పుండు పడి వ్రేలుని డాక్టర్ కటింగ్ చేస్తానన్నారు. సిలువ రక్తంతో మా వారికి స్వస్థత కలిగింది. హల్లెలూయ!

మా బాబు రామోజీ ఫిల్మ్‌సిటీలో జాబు చేసేవాడు. వివాహం అయిన మూడు నెలలకే రిజైన్ చేసి వచ్చేసాడు. అన్నవరం ప్రసాదం అందరికి ఇష్టం. కాని మేము తినటం మానేసాం. బాబు బాప్తీస్మం తీసుకోలేదు కదా! అని తిన్నాడు అంతే జాబు వదలుకున్నాడు.

(సశేషం)

# శతాధికవస్సర తెలుగు బాప్టిస్టు సంఘము

ప్రజాకవి శ్రీ రావూరి రత్నకవిగారి జ్యేష్టకుమారుడైన కృపారావుగారు, నేను గుంటూరులో ఎ.సి. కాలేజిలో పి.యు.సి. చదివేటప్పుడు బి.ఇడి. చదువుచూ, కేరిహాల్ (హాస్టల్)లో నన్ను ఎంతో ప్రేమించి ఆదరించేవాడు.

నేను ఒంగోలు శర్మకాలేజిలో బి.ఎ. చదివేటప్పుడు నాటి మిషనరీగారైన మార్టిన్ దొరగారి ఆధ్వర్యములో ఒంగోలు కాలేజి విద్యార్థుల కొరకు "కృపన్న" సమక్షములో క్లౌ యూనియన్ ప్రారంభించినప్పుడు కృపన్న మొదటి ప్రెసిడెంటుగా నడిపించారు.

తర్వాత కావలిలో ఎ.బి.యమ్. హైస్కూలులో హెడ్‌మాష్టరుగా పనిచేస్తున్నారని, తర్వాత విదేశాలకు వెళ్ళారని విన్నాను. రెండు సంవత్సరాల క్రితమే "హన్నాకృప" పనిమీద బాపట్లలో దైవ చిత్తానుసారముగా వారిని కలసుకొనిన నాట నుండి నా రచనలను, హన్నాకృప పత్రికను ఆదరించారు.

నెల్లూరు పట్టణంలో కుమ్మరకుంట జయకుమారు గారు, బేస్తవారిపేటలో బొప్పూరి విజయముగారు బాప్టిస్టు సంఘ గత వైభవమును నేటి హన్నాకృప చదువరులకు అందుబాటులోనికి తెచ్చినప్పటి నుండి కృపన్నతో హన్నాకృప అనుబంధం ఎక్కువయింది.

దేవుని కృపవలన ఇందుకు సంబంధించిన రాబోవు శీర్షికలన్నీ ఆంధ్రక్రైస్తవ సమాజము క్రొత్త భావాలతో పాత వైభవాన్ని ఉజ్జీవింప చేయగలదని ఈ కార్యక్రమములో పాఠకులు కూడ వారి యొక్క అమూల్యమైన భావములను ప్రచురణకు పంపగలరని ఆశిస్తున్నాను.

---

**సుదీర్ఘ చరిత్ర** గలిగిన తెలుగు బాప్టిస్టు సంఘము, ప్రస్తుత పతన స్థితి, రేపటి కొరకు సంస్కరించుకోవలసిన గురుతర బాధ్యను గూర్చి గత సంచికలో ఉపోద్ఘాతించాము. పతనానికి మూలమైన ఒక ప్రముఖ కారణాన్ని గుర్తిద్దాం. అది నాయకత్వం.

మిషనరీలు మనమధ్య సంఘాలు, సంస్థలు స్థాపించినప్పుడు కేవలము వారొక్కరే చేయలేదు. వారికి చేదోడు, వాదోడుగా మన తెలుగు నాయకులు తోడ్పడ్డారు. వారి విశ్వాసనీయత, నిస్వార్ధసేవ, సంపూర్ణ సమర్పణ మన ఉన్నతికి కారణం. ఒక్క మాటలో చెప్పాలంటే, వారు కొలస్సి 3:12 గల లక్షణాలు కలిగినవారు. ఏ విధమైన ప్రయాణ సౌకర్యంలేని ఆ రోజుల్లో మైళ్ళ దూరం కాలినడకన గ్రామాలు దర్శించి, సువార్త ప్రకటించి, సంఘములను ఏర్పాటు చేశారు. పదవులు, హోదాలు, జీతభత్యాలకు గాక వారు పొందిన రక్షణభాగ్యం అందరికి పంచడానికి ఎడతెరిపి లేని సేవ చేసినవారు. దేవుడు మెచ్చిన ఆ సేవాఫలితమే నేటి మనసంస్థలు, మంచి విద్యాలయాలు ఏర్పాడ్డాయి. పేరెన్నిక గన్న వైద్యశాలలను పొందాము. సువార్తసేవ తర్ఫీదుకు సెమినరీను పొందాము.

తద్వార ఎందరో ఉన్నత, అత్యున్నత విద్య నభ్యసించి ప్రభుత్వాలతో, కంపెనిలలో దేశవిదేశాలలో ఎన్నో గౌరవప్రధమైన పదవులు చేబట్టి మాతృసంస్థకు వన్నె తెచ్చారు. విద్యాధికులైన పాస్టర్లుగా, సంస్థల నిర్దేశకులుగా, టి.వి. ప్రసంగీకులుగా, దేశ, విదేశ సభలలో మూల నాయకులుగా ప్రఖ్యాతి గడించారు.

ఇంత వృద్ధి సాధించిన మన సంస్థ నేడు పతనావస్థలో ఉంది. కారణం ఒకటే నాయకత్వంలోపం, లోపభూయిష్టమైన నడిపింపు. దేవునికి భయపడని నాయకులు, వారి ఆలోచనలు. విద్యాలయాల వైపు చూస్తే, ఎంతో కాలంగా మిషనరీలు పాఠశాలలను నిర్వహించిన విధానాన్ని తుంగలో తొక్కి, "పంచాయితీ రాజ్" వ్యవస్థను పరిచయం చేశారు.

మొదటిగా "ట్రాన్సఫర్" పద్ధతిని ప్రవేశపెట్టి, నాయకులకు కక్ష్య ఉన్న వారందరిని విచక్షణారహితంగా మార్చి వారి ఉక్రోషాన్ని చల్లార్చుకున్నారు. ఎవరిమీదైనా కోపమున్నా, లేక డబ్బు సంపాదించాలన్నా "ట్రాన్స్‌ఫర్"

భూతాన్ని చూపి బెదిరిస్తున్నారు.

రెండవది - పోస్టుల విక్రయం. మైనారిటీ సంస్థలైన మనవాటిలో ఎక్కువ చెల్లించిన క్రైస్తవేతరులను వేసుకున్నారు. ఇంకా క్రైస్తవ నాయకులచే అనేకమైన అక్రమాలు జరిగాయి, జరుగుతున్నాయి. వాటిని గూర్చి మరొకసారి ప్రస్తావిద్దాం.

అప్పుడప్పుడు మన నాయకుల మధ్య కరపత్ర యుద్ధాలు జరుగుతుంటాయి. ఈ మధ్య వెలువడిన పెద్ద కరపత్రంలో "నవ సభ్య కూటమి" పై పేరు పేరున వారి నిర్వాహకాలను గూర్చి అసభ్య పదజాలంతో ప్రచురించారు. అందరికీ పంచారు. ఒక మిత్రునితో విషయాన్ని మాట్లా డుతూ, ఇంత భయంకరంగా వ్రాసినా మిన్న కున్నారేంటి అని అడిగితే, ఆ మిత్రుని జవాబు "దొంగకు తేలుకుట్టితే...." నేనలా అనుకోవడంలేదు. ఎందుకంటే అందరూ విద్యాధి కులైన పాస్టర్లు. ప్రఖ్యాతి వహించిన ప్రసంగీకులే (ఇతరులకు చెప్పేవారు) సెమినరీ ప్రొఫెసర్లే (నేర్పేవారు). నా అభిప్రాయం బహుశా వారు క్రీస్తు రీతిగా "తండ్రి వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించు" (లూకా 23:34). ఎంతటి గొప్ప మార్గదర్శకము! అయినచో నిరూపించు కొనవలసిన బాధ్యత కూడా వారిపై ఉన్నది. నీతిపరుడైన క్రీస్తుప్రభువు సిలువపై శ్రమపొంది మరణించాక, జరిగినది చూచి శతాధిపతి "ఈ మనుష్యుడు నిజముగా నీతిమంతుడై యుండెనని చెప్పి దేవుని మహిమ పరచెను".

మన సంస్థలకు కావలసినది దేవుని మహిమ పరచునాయకులు. అలాంటి నాయకులకొరకు వెదకుటకు, దేవుని సహాయమునకై ప్రార్థిస్తూ, సంస్థను సంస్కరించు కోవలసిన బాధ్యత ప్రతి బాప్టిస్టుమిషన్ క్రైస్తవుడు తెలుసుకొన వలయును. క్రీస్తు ప్రభువు సిలువ శ్రమలను భరించి మహిమ పొందాడు. ఇస్కరియోతు యూదా చెట్టుకు ఉరివేసికొని శాపగ్రస్తుడయ్యాడు.

**ఇట్లు**
**రావూరి కృపారావు**
**బాపట్ల**

# రావూరి కృపన్న

చిన్నతనం నుండి రావూరి కృపన్న అని పిలిచే వారము. గుంటూరు 1958లో "కేరి" హాలు నుండి బయటకు వచ్చిన తర్వాత దాదాపు 50 సంవత్సరాలు గడిచిన తర్వాత ఓ రోజు బాపట్లలో కనిపించాడు. నేను గుర్తుపట్టాను కాని ఆయన నన్ను అసలు గుర్తు పట్టలేదు. మాది ఒంగోలు అని చెప్పాను. తన ఇంటికి తీసుకొని వెళ్ళాడు. నా రచనలు ఆయనకు ఇచ్చాను. సామ్యేల్ రాజేంద్ర రచయిత అయ్యాడా? బాగున్నాడా అని, ఓ పుస్తకాన్ని తిరగేస్తూ అడిగాడు. నేనే సామ్యేలు రాజేంద్ర అన్నాను. ముందు నమ్మలేదు. తర్వాత నమ్మినాడు. చాల సహాయం చేసాడు. మరలా చిన్ననాడు ప్రేమించిన దానికంటే ఎక్కువగా అన్ని విషయంలో ప్రేమిస్తూనే ఉన్నాడు.

నేటి బాప్టిస్టు మిషన్ విషయం ఎప్పుడు బాధ పడుతుండేవాడు. నీ బాధ అంతా కాగితం మీద వ్రాసి ఇవ్వు 'హన్నకృప'లో ప్రచురిస్తానని అనేకసార్లు అడిగాను. సెప్టెంబరు 2010లో వ్రాసి పంపిస్తే ప్రచురించాను. ఇంకా వ్రాశాడు మరలా నవంబరు పత్రికలో "అన్నను" గురించి పరిచయము వ్రాశాను.

నవంబరు 13 శనివారం దాసరి ధనరాజుగారి మొదటి జ్ఞాపకార్థ కూడికకు ఒంగోలుకు పూర్ణ చంద్రరావు గారితో కలసి కారులో వచ్చి, నా ఆఫీసుకు వచ్చాడు. ఆయన గురించి డిశెంబరు నెల పత్రికలో నేను వ్రాసినది చదివి వినిపించాను. మధ్యహ్నం 3గం॥లకు ఆయన బాపట్ల వెళ్ళిపోయారు.

23-11-2010 సాయంకాలం 8గం॥లకు శ్రీ జడ్.సి. దేవదానంగారు కర్నూలు నుండి ఫోనుచేసి కొన్ని గంటల క్రితం కృపన్నను ప్రభువు తన దగ్గరకు పిలుచు కున్నారని చెబితే! నివ్వెరపోయాను. బాపట్లకు ఫోను చేసి నిర్ధారించుకున్నాను.

తెలుగు బాప్టిస్ట సంఘము గురించి ప్రభువు సంకల్పము గొప్పగా ఉందని నాకు చెప్పటానికే ఆయన ఒంగోలు నా దగ్గరకు వచ్చిరని నమ్ముతున్నాను.

ఆయన్న కుటుంబసభ్యులను, స్నేహితులను, ఆత్మీయులను ప్రభువు ఆదరించు గాక!



(సశేషం)

సీరియల్

# సువార్తలలోని యేసు కథ



శిష్యుడైన వాడు లోకమునకు ఉప్పయి యున్నాడని యేసుప్రభువు తన కొండమీద ప్రసంగములో ఇంతకు ముందే చెప్పాడు. ఇప్పుడు తనను వెంబడించాలని కోరుకునే వాడు మొదట తనను తాను ఉపేక్షించుకోవాలి. అంటే తన తల్లిదండ్రులను, భార్యను, బిడ్డలను చివరకు తన ప్రాణమును సహా ద్వేషించకుంటే తన శిష్యుడు కానేరడు. అలా ఉపేక్షించుకొనిన తర్వాత తన సిలువను తనే మోసుకుంటేనే గాని ఆయనను వెంబడించలేడు.

శిష్యులమని చెప్పుకుంటూ, గురువైన యేసు మాటను గైకొననివాడు తన ఉప్పదనమును (సారమును) పోగొట్టుకొనిన ఉప్పు వంటివాడు. అతను ఇటు మట్టికాదు, ఉప్పు కాదు కనుక మరి ఈ లోకములో దేనికి పనికిరాని వాడై బయట పారవేయబడతాడు. ప్రజల కాళ్ళ క్రింద నలుగ గొట్టబడుతాడు. అంటే ఎగతాళి చేయబడతారు అన్నాడు.

పరిసయ్యుల అధికారులలో ఒకరి ఇంటిలో విశ్రాంతి దిన భోజనము అయిన తర్వాత చెప్పిన ఉపమానములో ఏర్పరచబడినవారు విందుకు హాజరు కాకపోతే ఆయన భూమి మీద నున్న అన్ని తెగలవారిని విందుకు ఆహ్వానించాడు అని చెప్పిన ప్రభువును పరిసయ్యులు అర్థం చేసుకో లేకపోయారు.

యేసు భోజనమైన తర్వాత బయటకి వచ్చినప్పుడు సుంకరులు, పాపులు, అన్ని తెగలవారు వెంటరాసాగారు. యేసు పాపి, పాపికానివాడు అనే వ్యత్యాసాన్ని కొట్టివేసే మనుష్యుడు కావాలని తనున్న స్థితిలో నిలువడు. వాని పుట్టుక, పెరుగుదల ఈ రెండు అతని స్థానాన్ని ఈ సంఘంలో నిర్దేశించాయి.

వారి వృత్తిని బట్టి పరిసయ్యులు, శాస్త్రులచే విడనాడబడిన ఇశ్రాయేలు జనాంగమును కాని, అన్యజనాంగమును యేసు దూరము చెయ్యలేదు. అందువలన పరిసయ్యులు శాస్త్రులు దేవునికి దూరస్తులని వెలివేసిన వారందరూ యేసును హత్తుకోసాగారు.

అప్పటినుండి యేసును వెంబడించేవారి సంఖ్య బహు జనసముహము, ఒకరినొకరు త్రొక్కుకునేంత జన సమూహము ఆయనను వెంబడించనారంభించారు. ఇది చూసిన పరిసయ్యులు శాస్త్రులు యేసు యొక్క వ్యక్తిత్వాన్ని దెబ్బతియాలని ఆలోచించారు. సుంకరులతో, పాపులతో ఆయన సన్నిహితముగా ఉండటమే కాకుండా, రోమా ప్రభుత్వములో పనిచేయుచున్న సుంకరియైన లేవీని తన శిష్యుల బృందములోనే చేర్చుకున్నాడు.

పరిసయ్యుల విమర్శలకు ధీటుగా యేసు మూడు ముఖ్యమైన ఉపమాన కథలు చెప్పాడు. అందులో మొదటిది మానవుల యెడల దేవుని ప్రేమ, గొఱ్ఱెల కాపరికి అంటే గొఱ్ఱెలు కాచుకొనే గొఱ్ఱెల కాపరి ప్రేమ తన గొఱ్ఱెల మీదెలా ఉంటుందో అలా అని – ఎవనికైన వందగొఱ్ఱెలు ఉంటే వాటిని అడవిలో మేపుకొని రావటానికి తీసుకొని పోయిన సమయంలో ఒక గొఱ్ఱె గుంపులో నుండి తప్పిపోతే అతను మిగిలిన తొంభై తొమ్మిది గొఱ్ఱెలను అడవిలో విడిచిపెట్టి, ఆ తప్పిపోయిన గొఱ్ఱెకోసం అది దొరికే వరకూ వెదకుతాడు. అది దొరికినప్పుడు దానిని తన భుజాలమీద వేసుకొని మోసికొని వచ్చి తన బంధువులను, స్నేహితులను పిలచి తప్పిపోయిన నా గొఱ్ఱె దొరికింది. మనమంతా ఆనందించుదాము అని, నేను చెప్పేదేమంటే అదేవిధంగా మారుమనస్సు పొందనవసరంలేని తొంబది తొమ్మిది మంది నీతిమంతుల విషయం వలన కలిగే ఆనందం కంటే, పాపియైనవాడు ఒక్కరు మారుమనస్సు పొందితే పరలోకంలో ఉన్నవాళ్ళు ఎక్కువ సంతోషిస్తారు అని చెప్పాడు.

ఉపమానమును చెప్పుటకు యేసు గొఱ్ఱెలను ఎన్నుకొన్నాడు. ఇప్పుడు యేసును మోహరించిన జనము ఎక్కువ మంది పెరియా ప్రాంతమువారు. యొర్దానులోయ తూర్పు తట్టున అంటే మోయాబు సంతతివారు ఎక్కువగా గొఱ్ఱెల కాపరులు.

# The coal mine

Rudi Lack

The overalls we slipped into, were freshly washed and white. Now we strapped the battery packs to our belts and fastened the lights to our helmets. Ready to descend deep into the earth, to visit a coal mine.

As we entered the lift shaft sunlight vanished and we descended into the dark bowels of the earth. Down, down, and even farther down we went. Arriving at the bottom we boarded a little train and were soon travelling for miles to the place where the coal face appeared and the miners were chipping loose the sought - after material.

I could not help but think of what this material at one time was. Tropical rain forest, consisting of rotting fern and pretty useless wood that under pressure and heat had now, after so many thousands of years, become a valued source of heat, warmth and comfort to people living in the cold.

Was it not the same in our life? Jesus took us as we rotted away in our sin and made us into something very valuable. Even as he applies heat and pressure in and around us now, we become a source of warmth and comfort to other people in a cold world.

As we stumbled over mountains of coal were scooped up and put on conveyer belts finally emerged from pitch black tunnels into caverns that suddenly looked bright and light. The change was remarkable. "Oh, yes" explained the guide. "We spray the bigger tunnels with white paint, that reflects the light. This way we not only save energy by needing less light bulbs, but it also brightens the whole atmosphere, dispels depressive darkness and lifts our spirits."

The same is true spiritually. If we show more of our white robe of righteousness, we can dispel more of the gloomy darkness around us and contribute to the lifting of the downcast spirit that so often prevails among mankind.

On and on we went underground. Descending shafts to levels below, taking the train again, walking, crawling to new coal faces where miners were literally laying on their stomachs, hacking at the coal. We were so deep inside the earth, that the perspiration dripping from our brows left funny looking patterns on our blackened faces.

But something else was dripping all around. Water from the earth 's surface had seeped hundreds, even thousands of meters down into the tunnels. If water could penetrate the hard crust of the earth through all these layers of rock, surely God could get through some hard crusty hearts, penetrating the deep recesses of men 's hearts to soften that which still needed softening in life.

Lord, I thank you for the pressure and heat makes me into something useful that brings comfort to people in the cold. Help me to show the whiteness that you brought into my life, so that they will be cheered up and take courage. Thank you that you penetrate with your living water the deep recesses of my heart.

# ఆల్‌ఖైదా నేతృత్వంలో క్రైస్తవులపై దాడులు

ఇరాక్ :- అక్టోబరు 31 బాగాద్. " అవర్ లేడి ఆఫ్ డెలివరెన్స్ "చర్చి ప్రార్థనలతో, ఆరాధనలతో నిండి ఉండగా ముస్లిం మత తత్వ తీవ్రవాద సంస్థ ఆల్‌ఖైదా నేతృత్వంలోని సాయుధులైన ఆత్మాహతి దాడి సభ్యులు దాడి చేశారు.

అమెరికా బలగాలు ఇరాక్ యుద్ధ విజయంతో స్వదేశంలో అడుగుపెడుతుంటే, వారికి వీడ్కోలుగా డెలివరెన్స్ చర్చి నెత్తురు చిందించింది. 4గం॥ల పైగా సాగిన ఇస్లాం మత నరమేధం ఇరాకి బలగాల ప్రవేశంతో అదుపులోకి వచ్చింది.

డెలివరెన్స్ చర్చిలోకి ప్రవేశించిన సాయుధులు ముందుగా థార్ అబ్దుల్లా అనే క్రొత్తగా నెలక్రితం వివాహమైన పాస్టర్‌ను పాస్టరుతో పాటు అతని భార్య రఖద - అల్ - వఫిని కాల్చి చంపారు. వఫి అప్పడే ఒక నెల గర్భవతి.

సాయుధులు మిమ్ములను చంపి పరలోకం పోతాము. మీరు నరకానికి పొండి అంటూ విచక్షణా రహితంగా స్త్రీలను, పిల్లలను అందరిని బుల్లెట్ల వర్షంతో కాల్చి చంపారు.

ఆల్‌ఖైదా వాళ్ళు అస్సీరియన్ క్రిస్టియన్ సంఘాన్ని టార్గెట్ చేసుకుని దాడులు జరిపినట్లు తెలుస్తుంది.

దాడి జరిగిన సంఘటన స్థలంలో యెమెన్ మరియు రెండు ఈజిప్టు పాస్‌పోర్టులు దొరినట్లు అధికారులు వెల్లడించారు. దీనిని బట్టి తీవ్రవాదులు స్థానికులు కాదని బయటనుండి తర్ఫీదు పొందిన వచ్చిన వారని అధికారులు తెలిపారు.

62సం॥రాల మోన అబ్దుల్లా హదర్ ఇలా చెప్పింది. నేను చర్చిలో నా కుటుంబంతో ఆరాధిస్తున్నాను. కాల్పులు విని మేము గోడవైపు వెళ్ళాము. వాళ్ళు అందరిపై బుల్లెట్ల వర్షం కురిపించారు. నా చిన్న మనుమడిని వదలమని ప్రాధేయపడ్డాను. కాని ఆ చంటి బిడ్డను చంపి నా వీపుపై కాల్చారు. ఈ సంఘటనలో 44మంది విశ్వాసులు, ఇద్దరు పాస్టర్లు, 7 మంది సెక్యూరిటీవారు చనిపోయారు. నవంబర్‌లో మొసూల్‌లో క్రైస్తవులపై జరిగిన దాడిలో ముగ్గురు మరణించారు. మొసూల్‌లోని ఓ క్రైస్తవ వెల్డింగ్ షాప్‌పై జరిగిన దాడిలో ముగ్గురు మరణించారు.

తూర్పు మొసూల్ ప్రాంతంలో ఓ క్రైస్తవుని వాహనంలో అమర్చిన బాంబుపేలి క్రైస్తవునితో పాటు 6సం॥రాల అతని కుమార్తె మరణించింది.

నవంబర్ 16న ఇద్దరు క్రైస్తవులు హత్యకు గురయ్యారు.

.cnn సౌజన్యంతో. .... సేకరణ - జోమాన కరార్‌షా

# పోలీసుల సాక్షిగా క్రైస్తవులపై దాడి

నవంబర్ 7 ఒరిస్సా :- ఒరిస్సాలోని మల్కాన్‌గిరికి సమీపంలోని పెలిగూడ, కెందుగూడ మరియు టెలార్రై అనె 3 గ్రామాలలోని క్రైస్తవులపై సుమారు 250 మంది హైందవ మత తీవ్రవాదులు దాడిచేశారు. సేకరించిన వివరాలు ప్రకారం దుర్గా పండుగకుచందాలు ఇవ్వలేదనే కోపంతో దాడిజరిపినట్లు తెలియవచ్చింది. ఆ దాడి జరిగె సమయంలో అక్కడే ఉన్న పోలీసులు ప్రేక్షక్ పాత్ర వహించినట్లు తెలియవచ్చింది. ఈ టి.వి2 లో ఈ దాడి ప్రసారం చేయబడింది. బాధితులు మల్కాన్‌గిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికి ఇప్పటి వరకు ఎటువంటి పురోగతి కేసులో కనిపించలేదు.

# North East West South వార్తలు

## కాశ్మీర్‌లో క్రైస్తవ పాఠశాల దహనం

జమ్ము కాశ్మీర్‌లో 3 క్రైస్తవ పాఠశాలలు ముస్లిం తీవ్రవాదులుచే కాల్చివేయబడ్డాయి. పుల్‌వామ ప్రాంతంలోని గుడ్‌షెపర్డ్ పాఠశాలను తగులబెట్టారు.

జమ్ములోని పూంచ్ ప్రాంతంలోని క్రైస్ట్ స్కూల్ మరియు క్రైస్ట్ మొహల్లా స్కూల్ ముస్లిం గుంపుచే దాడి చేయబడి తగులబెట్టబడ్డాయి. రాష్ట్రంలో 0.0014 % శాతం ఉన్న క్రైస్తవులు సమాధానానికి, సహనానికి మారుపేరుగా నిలచారని, తమ విద్యతో మంచి సాక్ష్యం పొందారని అటువంటిది క్రైస్తవులపై దాడి హేయమని క్రైస్తవులు పేర్కొన్నారు.

మైనారిటీల ఆస్తులను, ప్రాణాలను కాపాడాలని ఏది ఏమైనా రెండు వర్గాల మధ్య సమైక్యత కొరకు పాటుపడాలని గృహనిర్బంధంలో ఉన్న ఏర్పాటువాద నాయకుడు సయ్యర్ అలిషాగిలాని ముస్లింలకు పిలుపునిచ్చాడు.

## ఇరాక్‌లో క్రైస్తవుల హత్య

నవంబర్ 22 ఇరాక్ :- ఉత్తర మొసూల్ ప్రాంతంలోని ఓ మోటర్ వర్క్‌షాప్‌లో ఇద్దరు ఇరాకీ క్రైస్తవులు హత్యకు గురయ్యారు. వారిద్దరు అన్నదమ్ములు అవడం విశేషం.

సాద్ హన్న (43), వాద్ హన్న (40) అనే సహోదరులను సాయంత్రం పూట కాల్చి చంపారు. బాగ్దాద్‌కు ఉత్తరంగా 350 కి.మీ. దూరంలో సంఘటన చోటు చేసుకుంది.

అంతేకాక క్రైస్తవులపై వరుస బాంబుదాడులు జరిగాయి. వీటిలో ఆరు మంది చనిపోగా 33 మంది గాయపడ్డారు.

## కర్ణాటకలో పాస్టర్‌పై దాడి

అక్టోబర్ 20, కర్ణాటక: కర్ణాటక రాష్ట్రంలో మరోసారి మతతత్వ బిజెపి పరిపాలన అండతో మతతత్వ తీవ్రవాదులు క్రైస్తవులపై కదం తొక్కారు. అక్టోబర్ 20వ తేది ఉదయం 10.30 గం॥లకు చిత్రదుర్గ జిల్లాలోని బెల్లకట్టె గ్రామంలో పాస్టర్ మల్లప్ప హనుమంతప్ప ఆంథ్రూ అనే పాస్టర్‌పై దాడి జరిగింది.

వివరాలు పరిశీలపై సమాధాన ప్రార్థన మందిరం పేరుతో గత 15సం॥రాల నుండి సేవ చేస్తున్న పాస్టర్ ఆంథ్రూ పైఎటువంటి ఫిర్యాదులు లేవు. అక్టోబర్ 20 ఉదయం తన సహోదరునితో రోడ్డుపై వెళుతుండగా సుమారు ఆరుమంది కల ఒక గుంపు దాడిచేశారు. దాడి చేయడమే కాకుండా ఇంటిని ప్రార్థనా మందిరాన్ని కాల్చివేశారు.

పాస్టర్ ఫిర్యాదు మేరకు బర్మసాగర్ పోలీస్ వారు మంజునాథ, పరశురామ్, రమణ, మరియు దేవరాజ్ అనె నలుగురిని అరెస్ట్ చేశారు. అయితే వారిని వెంటనే విడుదల చేశారు.